నేటి దినపత్రిక
# సూర్య
మంగళవారం
9 జనవరి
2024
పేజీలు 8
పల్నాడు జిల్లా





## వందరోజుల్లో ఎన్నికలు..
# మారిన వైసీపీ స్ట్రాటజీ..!!



- పత్యర్ధులుకు అర్ధంకాని రీతిలో మార్చుకుంటోన్న వైఖరి
- సిటింగ్‌లకు వణుకు పుట్టే విధంగా అభ్యర్ధులు ఎంపిక
- ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డికి లైన్ క్లియర్
- ప్రతిపక్ష పార్టీల మైనస్‌ను క్యాష్ చేసుకునే వ్యూహం
- బీసి సంక్షేమం, రాజకీయ అవకాశాలే లక్ష్యంగా ప్రచారం
- నగదు బదిలీ పథకాలపైనే ప్రచారాస్త్రాలు
- టిడిపి, వైసిపి పాలనలో ఉన్న వ్యత్యాసాన్ని చూపుతోన్న వైనం
- సొంత పార్టీలో అసంతృప్తి గళాలతో ప్రత్యేక బేటి
- దుమ్ముదులుతోన్న వైసిపి షోషల్ మీడియా



సార్వత్రిక ఎన్నికల కోసం ఒక వైపు ఎన్నికల కమీషన్ పర్యటనలు చేస్తున్న నేపధ్యంలో ప్రధాన పార్టీలు ఎన్నికల సమరానికి సన్నద్ధమవుతున్నాయి.అధికార వైసిపి అభ్యర్ధులు ఎంపిక విషయంలో కసరత్తు చేస్తుండటం,కొందరికి టిక్కెట్లు నిరాకరించడంతో నేతల స్వరం మారింది. అభ్యర్థులు ఎంపిక విషయంలో వ్యూహాత్మకంగా తన స్టాటజినీ కూడా మార్చుకుంటోంది. పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వంపై రాబందులు విరుచుకు పడుతున్నాయని ఆరోపణలు చేస్తున్న అధికార పార్టీ పేదలు బాగుంటే చూడలేని పరిస్థితి లో కొన్ని పార్టీలు ఉన్నాయని విరుచుకు పడుతోంది. ప్రతిపక్ష టిడిపి,జనసేన పెత్తందార్లకు కొమ్ముకాస్తున్నారు. ఇక నుంచి వారితో యుద్ధం చేస్తాం.. పేదలు, పెత్తందార్ల మధ్య యుద్ధంగా ఇప్పటి వరకు అభివర్ణించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పేదలు, పెత్తందార్ల మధ్య యుద్ధమని మాట్లాడుతూ వచ్చారు. ఇక నుంచి ఆ వ్యాఖ్యలను వల్లె వేస్తూనే మిగతా 3వ పేజీలో

వైసిపి వైఖరి మారింది.ఎన్నికలు సమాపిస్తున్న కొలది వైసిపి స్టాండ్ ఎప్పటికప్పుడు మార్చుకుంటోంది.ప్రతిపక్షాలకు అర్ధంకాని రీతిలో నిర్ణయాలు తీసుకుంటుంది.గత నెలరోజులుగా ఎమ్మెల్యేల అభ్యర్ధులును ఖరారు చేస్తున్న నేనధ్యంలో కొన్ని నియోజకవర్గఆలకు అభ్యర్ధులను మార్చుతున్నారు. సిటింగులు 30 శాతం గెలిచే అవకాశం ఉన్నా వారికే టిక్కెట్లు కేటాయిస్తున్నారు. ఇందులో నర్సరావుపేట సిట్టింగ్ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి మళ్ళీ టిక్కెట్ ఇచ్చారు. అసంతృప్తులకు బుజ్జగింపుల పర్వాన్ని ఎంపి విజయశాయిరెడ్డికి అప్పటజెప్పినట్లుగా సమాచారం అందులోంది. జిల్లాలో రోజురోజుకు మారుతోన్న రాజకీయాల పరంపరలో వైసిపి ఆచితూచి వ్యవహరిస్తోంది.కాగా ఎంపి కృష్ణదేవరాయలు విషయంలో అధిష్టానం మళ్ళీ పునరాలోచనలో పడ్డట్లు సమాచారం. రెండు రోజుల్లో ఆ విషయం కూడా తేలిపోనుంది. ఒక వైపు అభ్యర్ధులు కసరత్తు చేస్తూనే మరో వైపు క్షేత్ర స్థాయిలో పార్టీ విషయంపై కూడా అధినేత చూస్తున్నట్లు తెలుస్తోంది.నేడో..రేపో 175 నియోజకవర్గాలకు అభ్యర్ధులను ప్రకటించి జిల్లాల పర్యటన చేయాలని ముఖ్యమంత్రి భావిస్తున్నట్లు తెలుస్తోంది.

నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా




### పొందుగల చెక్‌పోస్ట్ వద్ద
## రూ.12.50 లక్షల నగదు స్వాధీనం

**దాచేపల్లి,మేజర్ న్యూస్ :** ఆంధ్ర తెలంగాణ సరిహద్దు చెక్పోస్ట్ వద్ద రూ. 12.50 లక్షల నగదును స్వాధీనం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఆదేశాలతో చెక్పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణ నుంచి ఆంధ్ర వైపు వస్తున్న కారులో నగదును గుర్తించారు. హైదరాబాద్ షాద్నగర్కు చెందిన వైకుంఠ మధుసూదన్ రావు గా అతని వద్ద ఎలాంటి రసీదులు లేకపోవడంతో నగదును సీజ్ చేశారు. దొరికిన మొత్తాన్ని తదుపరి చర్యల కోసం ఐటి శాఖ పంపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ తనిఖీలలో ఎస్ఐ నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు .



# పల్నాట అభివృద్ధి పరుగులు

- సఫలమైన ఎంపీ కృష్ణదేవరాయలు కృషి
- ఈనెల 10వ తేదీన నకరికల్లు మండలం, గుండ్లపల్లి వద్ద
- ఇండో-ఇజ్రాయెల్ ప్రాజెక్టుకు గ్రాండ్‌గా శంకుస్థాపన
- రూ.10.61కోట్లతో, 25.57 ఎకరాల్లో నిర్మాణానికి శంకుస్థాపన
- మిరప, కూరగాయల సాగులో.. తక్కువ నీటి వాడకం

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

అభివృద్ధిలో పలనాడు పరుగులు పెడుతోంది. యువ రాజకీయ నేతల అరంగ్రేటం తో పల్నాడు సమస్యలు ఒక్కొక్కటిగా తీరిపోతున్నాయి. విద్య వైద్యం రంగాలలో అభివృద్ధి సాధిస్తున్న పల్నాడు పారిశ్రామిక విధానంలో కూడా దూసుకుపోతోంది. పల్నాడు జిల్లాలోని పెద్ద ప్రాజెక్టు రావడానికి ఎంపీ శ్రీకృష్ణదేవరాయలకు పల్నాడు ప్రజలు ధన్యవాదాలు చెబుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో రైతుల అవసరాలకు అనుగుణంగా ఇజ్రాయిల్ సాంకేతిక సహకారంతో నకరికల్లు సమీపంలో భారీ ప్రాజెక్టు నిర్మాణానికి పదవ తేదీన స్థాపన చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ప్రాజెక్టు రావడానికి ఎంతో కృషి చేసిన ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు పలువు రైతులకు సొంతగా ఆహ్వానం పంపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో ఇది ఒకటని దీన్ని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ కోరుతున్నారు. రావడానికి రైతులకు ఎంతో మేలు కలిగించే పెద్ద ప్రాజెక్టు మిగతా 3వ పేజీలో

## ఈ నెల 12,13 తేదీలలో కర్నూలులో ఎస్టి యు వజ్రోత్సవాల వేడుకలు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

ఈ నెల 12,13 తేదీలలో కర్నూలు ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరగనున్న ఎస్ టి యు వజ్రోత్సవాల వేడుకలకు సత్తెనపల్లి మండలం నుండి ఉపా ధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసినదిగా సత్తెన పల్లి మండల అధ్యక్షులు ఎస్.ఎం. రహమాన్, ప్రధాన కార్యదర్శి ఎం.అ ప్పారావు కోరారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫణిదం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భ్రుగుబండ, మండలం లోని వివిధ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో వజ్రోత్సవ వేడుకల పోస్టర్ ను ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా రహమాన్ మాట్లాడుతూ... ఎస్. టి.యు సం ఘం స్వాతంత్ర్యానికి పూర్వమే స్థాపించిన సంఘమని కొనియాడారు. ఇప్పు డు 75 వసంతాలు పూర్తి చేసుకొని ఉపాధ్యాయ లోకానికి ఎనలేని సేవలం దిస్తూ ముందుకు వెళుతున్న గొప్ప సంఘమని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర బాధ్యులు ఎస్.ఎం.సుభాని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫణిదం, భృగుబండ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, సుధాకర్, సభ్యులు సాల్మన్ రాజు, మూర్తి, టి.రాజు, సుభానీ, సుబ్బు పాల్గొన్నారు.

## ఈరోజు కారంపూడి లో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి చే కొత్త పెన్షన్లు పంపిణీ



కారంపూడి, మేజర్‌న్యూస్

రేపు కారంపూడి మండల నూతనంగా మంజూరైన పెన్షన్ల ను మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృషా రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయనున్నారని మండల ఎంపిడివో జీ.శ్రీనివాస రెడ్డి తెలిపారు.మండల వ్యాప్తంగా 362 పెన్షన్ లు పై అధికారులకు అనుమ తికి పంపగా 235 మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు.మిగతా అప్లికేషన్ లు వివిధ కారణంగా ఆగి ఉన్నాయని, అవి తొందరలో వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలానికి సం బంధించిన అధికారులు హాజరవ్వాలని ఆయన ఆదేశించారు.ఎంపీటీసీ లు, సర్పంచు లు, ప్రజాప్రతినిధులు కూడా విధిగా హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులు కూడా పాల్గొనాలని విన్నవించారు.

## అలెక్స్ తల్లిదండ్రులను ఓదార్చున రాజేష్ నాయుడు



నాదెండ్ల, మేజర్‌న్యూస్

నాదెండ్ల మండలలోని తూబాడు గ్రామానికి చెందిన నూతక్కి అశోక్, వసుంధరల నాలుగేళ్ల కుమారుడు అలెక్స్ అనారోగ్యంతో ఆదివారం కన్ను మూశాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరి పేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు సోమవారం గ్రామానికి వెళ్లి అలెక్స్ పార్థివ దేహం వద్ద నివాళి అర్పించారు. చిన్నారి అకాల మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. శోకసంద్రంలో మునిగిపోయిన తల్లిదండ్రులను ఓదార్చారు. కార్యక్రమంలో ఎంపీపీ తలతోటి రాణి రత్త య్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు మద్దూరి కోటిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, సీనియర్ నాయకులు సింగారెడ్డి కోటిరెడ్డి, పంగులూరి వెంగళరాయుడు, కొచ్చర్ల కిషోర్, బండారు జయ, సాపా సైదా వలి, తూబాడు గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 11న సంక్రాతి ముగ్గుల పోటీలు

గురజాల, మేజర్‌న్యూస్

చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్, పల్నాడు హాస్పిటల్స్ ఆధ్వర్యంలోఈ నెల11వ తేదీ గురువారం మధ్యాహ్నం 3 గంటలకు సోషల్ మీడియా కాన్సెప్ట్ ఆధారంగా మండల స్థాయి ముగ్గుల పోటీలు జరుగునునట్లు గమిడి సురేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో గెలిచిన వారికి మొదటి బహుమతి రిఫ్రిజిరేటర్ ఫ్రిడ్జ్, రెండో బహుమతి ఎల్ఈడి టీవీ, మూడో బహుమతి మిక్సర్ గ్రైండర్, కౌన్సిలేషన్ బహుమతులు ఐదు చీరలు, పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి ఇవ్వబడునని తెలిపారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణం రైల్వే గ్రేట్ పక్కన ఈ పోటీలు జరగనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ముందుగా మీ పేరు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవలని,రిజిస్ట్రేషన్ కొరకు 9293808028 సంప్రదించవలని సూచించారు.

# అయోధ్య శ్రీరాములు వారి శోభాయాత్ర



కారంపూడి, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా కారంపూడి మండలం లోని పెద్ద కొదమ గుండ్ల గ్రామంలో భక్తజన బృందం ఆధ్వర్య ంలో శ్రీరాముల వారి దేవస్థానం నుండి పూజారి గుదిమెళ్ళ శ్రీమన్నారాయణ చార్యులు పూజా కార్యక్రమం తో ప్రారంభించి మంగళ వాయిద్యాల తో అయోధ్య నుండి వచ్చిన అక్షితలు కరపత్రము లు తీసుకొని శ్రీరాముల వారి చిత్రపటంతో ఊరే గింపుగా గ్రామం మొత్తం శోభాయాత్ర నిర్వ హించి ప్రతి ఇంటి నుండి మహిళలు శ్రీరాములు వారి చిత్రపటానికి వారు పోసి కొబ్బరికాయలు కొట్టి భజన నామ సంకీర్తనలతో జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అనే నామంతో గ్రామం మొత్తం కూడా తిరిగి అయోధ్య శ్రీ రాముల వారి శోభాయాత్ర ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్ర మంలో గంగి శెట్టి వెంకటేశ్వర్లు, కర్రెడ్ల శ్రీనివాస రావు, దేవన బోయిన రామకృష్ణ ,యర్రబల్లి కాశీ విశ్వ నాథం, గంటా వెంకటేశ్వర్ రెడ్డి, కర్రెడ్ల వెంకటేశ్వరరావు, రుద్రబో యిన మల్లికార్జునరావు, మేకపోతు నారాయణరెడ్డి , శిరసనగండ్ల వర్మ, మరియు కోలాట బృందం మహిళా భక్తులు భక్తజనులు పర్యవేక్షణ నిర్వ హించడం జరిగినది గురజాల ఆర్ఎ స్ఎస్ ప్రచార ప్రముఖ ఎల్ పుల్లారా వు కారంపూడి నుండి విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు చిట్టిప్రోలు నరసింహారావు విశ్వహిందూ పరిషత్ సభ్యులు భవిరిశెట్టి రామారావు, శెట్టి హనుమం తరావు, ఆత్మకూరి సాంబ శివరావు, సన్నిధి జగన్మో హన్రావు, గుండా ఉమామహే శ్వరరావు, గుండా నరసింహారావు, తదితరులు పాల్గొని అయోధ్య శ్రీరాములు వారి శోభాయాత్ర విజయవంతం చేయడం జరిగినది వచ్చిన భక్తులందరికీ కూడా తీర్థ ప్రసాదాలు అందించడం జరిగినది.

## అంగన్వాడీలపై ఎస్మా చట్టం ప్రయోగించడం చాలా దుర్మార్గమైన చర్య



కారంపూడి, మేజర్‌న్యూస్

గత కొన్ని రోజులుగా మాచర్ల నియోజ కవర్గం లో అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ చేస్తున్న నిరసన కార్యక్రమం, కొన్ని రోజులు దాటిపోయినా ప్రభుత్వం వారి సమస్యల పరిష్కారం కోసం ఆలోచించకపోగా ఎస్మా చట్టాన్ని ప్రయోగించి వాళ్ళ హక్కులకు భంగం కలిగించడం చాలా బాధాకరమైన విషయం. అంగన్వాడీ వర్కర్స్ అత్యవసర విభాగానికి సంబంధించిన వారు కానప్పటికీ ఈ చట్టాన్ని ఉపయోగించి వీరి గొంతు నొక్కటం దుర్మార్గమైన చర్య. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదల మహిళల పట్ల ప్రభుత్వం వివక్ష చూపటం చాలా బాధాకరం. నా అక్కలు,నా చెల్లెలు,నా ఎస్సీలు, నా బీసీలు, అని ముసలి కన్నీరు కార్చే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి యొక్క బూటకపు మాటలు ప్రజలకు ఇప్పుడు అర్థమవుతుంది అనీ,తమ సమస్యల కోసం పోరాటాలు చేస్తున్న వారిపైన, ప్రతిపక్ష పార్టీలు పైన, ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని అణిచివేయటం చాలా బాధాకరం. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి గత కొన్ని రోజుల నుంచి వారు చేస్తున్న న్యాయమైన కోరికలు తీర్చవలసిందిగా, అదేవిధంగా ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 2 ను వెంటనే రద్దుచేసి, ఎస్మా చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని జనసేన పార్టీ తరఫున ప్రభుత్వాన్ని కోరుచున్నాము.జనసేన పార్టీ అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ చేస్తున్న నిరసన దీక్ష కార్యక్రమానికి,వారి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు జనసేన పార్టీ పూర్తిగా వారికి అండగా ఉంటుంది అనీ,వారి న్యాయమైన కోరికలు తీరేవరకు జనసేన పార్టీ పోరాటం చేస్తుందని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాము.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించటం చేతకాని వైకాపా ప్రభుత్వం: సీపీఐ నాయకులు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

అంగన్వాడీ కార్యకర్తలపై ఎస్మా చట్టం ఉపయోగించి ఉద్యమాన్ని అన గదొక్కాలి అనుకోవడం మూర? త్వమని సిపిఐ పల్నాడు జిల్లా కార్య వర్గ సభ్యులు ఆంధ్రప్రదేశ్ ప్రజానా ట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి బైరా పట్నం రామకృష్ణ పెదకూ రపాడు నియోజక వర్గ.ఎ.ఐ.టి.యు. సి గౌరవ అధ్యక్షులు సిపిఐ ఏరియా కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు సి యు టి యు ప్రాంత కార్యదర్శి బి సూరిబాబు అన్నారు. సోమవారం అమరావతి లోని తాహసిల్దార్ కార్యా లయం వద్ద అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో 28 రోజులుగ చేస్తున్న నిరాహార దీక్షలో భాగంగా సిపిఐ నాయకత్వంలో దీక్షలకు సంఘీభావం తెలుపుతూ ఈ సందర్భంగా రామ కృష్ణ శ్రీనివాసరావు మాట్లాడు తూ ఎన్నికల హామీలతో తెలంగాణ కన్న 1000 ఎక్కువ ఇస్తానని నమ్మబలికి గద్దెనెక్కిన తర్వాత ఏరు దాటిన తర్వాత తెప్ప తగలేసిన సందంగా వ్యవహరించటం దుర్మార్గమని అన్నా రు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మో హన్ రెడ్డి ఇచ్చిన హామీని అధి కారం లోకి వచ్చిన తర్వాత నెరవే ర్చాలని విజ్ఞప్తులు చేసినప్పటికీ పెడచెవిన పెట్టిన ప్రభుత్వానికి కనివిపుకలిగిం చేందుకు. వారి హక్కుల పరిరక్షించు కునే అందుకు అంగన్వాడి కార్య కర్తలు ఉద్యమాన్ని చేపట్టటాన్ని సభ్య సమాజం మద్దతు తెలపాల్సిన అవ సరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవ శపెట్టిన ఎస్మ జీవోకాపీలను ముం దుగా ఏర్పాటు చేసిన బోగి మంటల్లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అం గన్వాడీ కార్యకర్తలు ప్రభుత్వ విధానా న్ని తూర్పారపడుతూ వివిధ పాటలు పాడారు.ఈ కార్యక్రమంలో అంగ న్వాడీ నాయకురాలు సుభాషిని శ్రీ జ్యోతి స్వర్ణ భారతి దుర్గ పాల్గొన్నారు.

## ఘనంగా భవిత పాఠశాలలో ఎన్నారై ఎం. మధు జన్మదిన వేడుకలు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

నియోజకవర్గ, మండల కేంద్రమైన పెద్దకూరపాడు లోని భవిత పాఠశాలలో సోమవారం తానా సభ్యు లు, మైత్రి కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (యూఎస్ఏ) అధిపతి మారేడు మధు జన్మదిన వేడుకలను పుం స్కరించు కొని రాయపూడి సెల్ఫ్ ఫౌండేషన్ సౌజ న్యంతో ఫౌండేషన్ నిర్వాహకుడు రాయపూడి సాం బశివరావు ఆధ్వర్య ంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మం డల విద్యా శాఖ అధికారి ఏకుల ప్రసా దరావు పాల్గొని కేకును కట్ చేసి ఎం. మధుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భం గా ఎంఈఓ ఏకుల ప్రసాదరావు మాట్లాడుతూ విదేశా లలో ఉన్నత స్థానంలో ఉండి కూడా తన మాతృ భూమిపై పుట్టి నరోజు వేడుక లను జరుపుకోవాలనే సదుద్దేశంతో ప్రత్యేక అవసరాలు కలిగిన భవిత పాఠశాల విద్యా ర్థుల మధ్య తన పుట్టినరోజు వేడుకలను నిర్వహి ంచు కోవడం ఎంతో అభినందనీ యమ న్నారు. దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తులు మాతృదేశంలోని పేద మధ్య తరగతి ప్రజలకు తమ వంతు సాయం అందించాలని కోరారు. ఎన్నారై ఎం మధు వంటి విదేశాల్లో స్థిరపడిన తమ వారి ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన టువంటి భవిత పాఠశాలలోని విద్యార్థుల మధ్య ఇలాంటి అందరికీ ఆదర్శప్రాయమై నటు వంటి మంచి కార్యక్రమాలను నిర్వహి స్తున్న రాయ పూడి సాంబ శివరావు మాస్టారు అభినందనీయులని పాఠ శాల ఉపాధ్యా యులు విద్యార్థులతో కలిసి ఎం. మధుకు పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు ధన్యవాద ము లు తెలియ జశారు. అనంతరం అన్న దాన కార్యక్ర మాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్ర మంలో ప్రత్యేక భవిత పాఠశాల ఉపాధ్యాయులు ప్రియ, రమ్య ,రహీం, స్థానిక పాఠశాల ఉపాధ్యా యులు నిర్మల, అనిత కుమారి, ఎం ఆర్ సి కార్యా లయ సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మొదలయ్య మృతికి ఘనంగా నివాళులర్పించిన మల్లెల రాజేష్...



నాదెండ్ల మేజర్ న్యూస్ : నాదెండ్ల మండలం గణప వరం గ్రామం 4వ వార్డు కు చెందిన కొండ్రాసి మొసలయ్య సోమవారం పరమపదించారు. సమా చారం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు గ్రామానికి వెళ్లి మొసలయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, మునిసిపల్ వైస్ ఛైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ తులం సుధాకర్, మాజీ ఉపసర్పంచ్ గాలి బుచ్చయ్య, గాలి హనుమంతరావు, తులం వెంకయ్య, గువ్వల వెంకటేశ్వర్లు, సాపా సైదావలి, కొచ్చర్ల కిషోర్, పందుల బుల్లబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

**సందెపూడిలో..**

చిలకలూరిపేట మేజర్ న్యూస్ : యడ్లపాడు మండలం సందెపూడి గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త తుర్లపాడు బాలస్వామి(38) గుండెపోటుతో పరమపదించారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట నియోజకవర్గ సమ న్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు సోమవారం ఉదయం గ్రామానికి వెళ్లి బాలస్వామి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. చిన్నవయసులోనే బాలస్వామి మరణించడం బాధాకరమని.. ఆయన కుటుంబానికి తాను, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యడ్లపాడు మండల అధ్యక్షులు ఘంటా శంకర్, జేసీఎస్ మండల కన్వీనర్ రాచమంటి చింతారావు, నాయకులు గణేశుని పెద్ద నాగయ్య, చిన్న నాగయ్య, గుర్రం వీరరాఘవయ్య, కృష్ణమూర్తి, సర్పంచ్ రావూరి వేణు, కర్నాటి సుబ్బారావు, ప్రత్తిపాటి ఆనంద్, పందుల బుల్లబ్బాయి, పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, మునిసిపల్ వైస్‌ఛైర్మన్ వలేటి వెంకటేశ్వర్లరావు తదితరులు బాలస్వామి భౌతికకాయం వద్ద నివాళి అర్పించినవారిలో ఉన్నారు.

## పెన్షనర్స్ 2024 డైరీ ఆవిష్కరణ

మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2024 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం మాచర్ల పట్టణంలో పెన్షనర్స్ అసోసియేషన్ భవనం నందు సోమవారం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు నందా నరసింహయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు అందరూ జనవరి, ఫిబ్రవరి నెలలలో లైఫ్ సర్టిఫికెట్ను సంబంధిత సబ్ ట్రెజరీ అధికారులకు సమర్పించవలసి ఉన్నదని తెలియజేశారు. పెన్షనర్లు వారి సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే స్థానిక కార్యాలయాన్ని సంప్రదించి పరిష్కరింప చేసుకోవాలని కోరారు. ఎవరైనా పెన్షనర్లు అనారోగ్యంతో బాధపడుతూ, కార్యాలయానికి రాలేని వారు తమను సంప్రదించినట్లయితే, వారి ఇంటికి వచ్చి లైవ్ సర్టిఫికెట్ను తీయించి ఇవ్వడం జరుగుతుందని, ఈ సేవలను రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ రామకృష్ణారావు, ట్రెజరర్ గాలిబ్,అంజయ్య, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పల్నాట అభివృద్ధి పరుగులు

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణానికి ముహూర్తం ఖరారయ్యింది. వ్యవసాయమే ప్రధాన ఆధారితమైన పల్నాడులో అన్నదాతలకు మంచిరోజులు వచ్చాయి. సాగులో అతితక్కువ నీటి వాడకంతో, రసాయనాలు తక్కువగా వాడి అధిక దిగుబడులు ఎలా పొందవచ్చు, నూతన వంగడాలను ఎలా తయారుచేసుకోవచ్చు అనే విధానాలను... రైతులకు నేర్పించే.. ఇండో- ఇజ్రాయేల్ ప్రాజెక్టు నిర్మాణ శంకుస్థాపనజరగనుంది. ఈ నెల 10వతేదీన ఉదయం 10గంటలకు జరగనుంది. సత్తెనపల్లి నియోజకవర్గం నకరికల్లు మండలం, గుండ్లపల్లి వద్ద 25.57ఎకరాల్లో.. రూ..10.61కోట్లతో ఈ నిర్మాణం జరగనుంది. అత్యాధునిక లేబరేటరీతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో ల్యాబ్‌లు ఈ ప్రాజెక్టు ద్వారా ఏర్పటవుతాయి. ప్రాజెక్టు ద్వారా మిరప, కూరగాయలు( టమోట, చెర్రి టమోటా, దోసకాయ, వంకాయ, క్యాప్సికమ్, ఇతరా కూరగాయలు) సాగు చేసే విధానాలు రైతులకు అందుతాయి. ఈ ప్రాజెక్టులో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో కూడిన నిర్మాణంలో.. నర్సరీలు పెంపకం కోసం ఫ్యాన్‌లు, ప్యాడ్ వ్యవస్థతో కూడిన గ్రీన్‌హౌస్, హై టన్నెల్‌లు, వెంటిలేటెడ్ గ్రీన్‌హౌస్‌లు, ప్రీ కూలింగ్ ఛాంబర్‌లు, సహజ వెంటిలేటెడ్ గ్రీన్‌హౌస్‌లు నిర్మాణంచేస్తారు. గతంలో కుప్పంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరగగా.. ఇప్పుడు రెండవదిగా పల్నాడులో ఈ ప్రాజెక్టు ఏర్పాటవుతుంది. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి నార్ గిలోన్ (భారతదేశంలో ఇజ్రాయేల్ రాయబారి) కాకాని గోవర్ధన్ రెడ్డి (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి) అంబటి రాంబాబు (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి) లావు శ్రీకృష్ణదేవరాయలు (నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు) గోపాల్ కృష్ణద్వివేది (వ్యవసాయం, సహకార శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఆంధ్రప్రదేశ్)హరాస్, ఎస్ఎస్ శ్రీధర్ (హర్టికల్చర్ కమీషనర్, ఆంధ్రప్రదేశ్), లోతేటి శివశంకర్ (పల్నాడు జిల్లా కలెక్టర్) పల్నాడులో రైతాంగానికి ఉపయుక్తమైన ఈ శంకుస్థాపన మహోత్సవానికి పల్నాడు ప్రాంత రైతులు తరలి రావాలని ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు కోరారు.

# రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టారు : జీవీ ఆంజనేయులు



నరసరావుపేట మేజర్ న్యూస్ : రాష్ట్రంలో రైతాంగాన్ని నట్టేట ముంచి రైతుల ఆత్మహత్యలకు కారణమైన రాచక వైసిపి పాలనకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సైకో జగన్ రెడ్డి వ్యవసాయ శాఖను మూసివేసి ఉద్యానవన శాఖను రోడ్డున పడేశారని విమర్శించారు. దేశానికి వెన్నుముకైన రైతు అకాల ప్రకృతి విపత్తులకు గురై పంటలు పూర్తిగా నష్టపోయి అప్పుల పాలైన రైతులను, కౌలు రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నేడు రోజుకు ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి ఏర్పడిందని, దేశంలోనే రాష్ట్రం కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలో, రైతుల ఆత్మహత్యల్లో మూడో స్థానంలో ఉండి, రైతు అప్పుల్లో మొదటి స్థానంలో ఉండని ఇందుకు అసమర్థ జగన్ రెడ్డి సిగ్గుపడాలన్నారు.రివర్స్ టెండర్ల పేరుతో ఇరిగేషన్ నాశనం చేశాడని, రాష్ట్ర సీఎంకు రైతు సాగు కష్టం తెలియదని ఎదేవ చేశారు. నాడు టిడిపి పాలనలో పట్టిసీమ చేపడితే జగన్ రెడ్డి వక్రసాధింపుతో పట్టిసీమ పాడు పెట్టడం ఎంత దుర్మార్గమని ప్రశ్నించారు. రాష్ట్రానికి జీవనాడైనా పోలవరాన్ని గోదాట్లో కలిపేశాడని విమర్శించారు. నాలుగున్నర ఏళ్ల వైసిపి పాలనలో యువత భవిష్యత్తు అంధకారంగా మారిందని, ప్రత్యేక జాబ్ క్యాలెండర్ అంటూ హామీ ఇచ్చిన జగన్ రెడ్డి యువతను మోసం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు.టిడిపి పాలనలో ఉద్యోగాలు తెస్తే జగన్ రెడ్డి పాలనలో గంజాయి తెచ్చాడని, టీచర్ ఉద్యోగాలు ఇస్తే.. జగన్ వాలంటీర్ ఉద్యోగాలు.. మటన్ మార్ట ఉద్యోగాలు వచ్చారని, టిడిపి పరిశ్రమలు తెస్తే జగన్ రెడ్డి మాఫియా ఇచ్చాడని విమర్శించారు. సంక్షేమం పేరుతో వైసిపి ప్రభుత్వం అన్ని రంగాల వారిని మోసం చేస్తూ దోచుకుంటుందన్నారు. పన్నుల బాదులతో రాష్ట్ర ప్రజల రక్తం పిలుస్తున్నాడని, ఫీజు రియంబర్స్మెంట్ కట్ చేయటం, రైతు సబ్సిడీలు తొలగించడం, దళితులకు బీసీల పథకాలు నిలిపివేసి 100 పైగా సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారని విమర్శించారు. మద్యపానం నిషేధమని మహిళలను నమ్మించి ఏకంగా సొంత బ్రాండ్లు పెట్టి కోట్లు దోచుకున్నారని అన్నారు.కరెంటు చార్జీలు పూర్తిగా తగ్గిస్తానని ప్రజలను నమ్మించి 200 వచ్చే బిల్లును 2000 చేయడమే కాక అర్హులైన పేదలకు ప్రభుత్వం పథకాలు దూరం చేస్తున్నారని ఆరోపించారు. ఇసుక మట్టి మద్యం మాఫియాతో కోట్లు దోచుకుంటూ ప్రజలను మోసం చేస్తున్న సైకో జగన్ రెడ్డి అరాచక పాలనను ప్రజలు గుర్తించారని రానున్న ఎన్నికల్లో పొరపాటు చెప్పేది సిద్ధంగా ఉన్నారని అన్నారు.

# అన్నారం గ్రామంలో బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ

నరసరావుపేట మేజర్ న్యూస్ : రొంపిచర్ల మండలం అన్నారం గ్రామంలో "బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ చదలవాద అరవింద బాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సంక్షేమ పథకాలకు బాబు షూరిటీతో మనకు భవిష్యత్తు గ్యారెంటీయని తెలిపారు.పాలన సంస్కరణలు చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని సంపదను సృష్టించి పేదవాడి ఆదాయం పది రెట్లు పెంచగల సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబు నాయుడని తెలిపారు.గతం మారాలన్నా - భవిష్యత్తు బాగుండాలన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు.గోపిరెడ్డి ఎమ్మెల్యేగా నరసరావుపేట అభివృద్ధికి చేసిన సేవెంటో ప్రజలు గోపిరెడ్డిని నిలదీయాలని అరవిందబాబు పిలుపునిచ్చారు.జగన్ రెడ్డి పాలనలో నిత్యవసర వస్తు ధరలు నిత్యం పెంచుతూ పేదల ఆదాయం అంతా నిత్యవసర వస్తువుల కొనుగోలుకే సాలక పాతాళంలోనికి తొక్క పడిందన్నారు.జగన్ రెడ్డి నిర్ణయాలు పేదవాన్ని మరింత పేదవాడిగా మారుస్తూ పెత్తందారుల ఆదాయాలు పదిరెట్లు పెరిగే విధంగా దోపిడీ పాలన సాగుతుందన్నారు. జగన్‌రెడ్డి పాలనలో వైసీపీ గుండాలు, ఎమ్మెల్యేలు అవినీతి అక్రమంగా వందల కోట్లు సంపాదించి బినామీల పేర్లతో సిస్ బ్యాంక్ అకౌంట్‌లలో సంపదను దాచిపెట్టారని ఎద్దేవా చేశారు.అభివృద్ధికి శనీశ్వరులైన గోపిరెడ్డిని,జగన్ రెడ్డిని తరిమికొట్టి అభివృద్ధికి మునీశ్వరుడైన చంద్రబాబును గెలిపించాలని చదలవాద పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీకి మీరు వేసే ఓటు వైసిపి అవినీతి అంతం చేయడానికి అందించే పాశు పత అస్త్రం వంటిదన్నారు.క్విట్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సేవ్ నరసరావుపేట అనే నినాదంతో చదలవాద "బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వందరోజుల్లో ఎన్నికలు.. మారిన వైసీపీ స్ట్రాటజీ..!!

(మొదటి పేజీ తరువాయి)

మరో వైపు గత ప్రభుత్వానికి.. ఈ ప్రభుత్వ పాలన చూడాలని ప్రజలకు సూచించన్నున్నారు.ఈ నేపథ్యంలో సచివాలయ కన్వీనర్ల సమావేశాలలో సైతం ఎమ్మెల్యేలు చెప్పాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఇటు ఎమ్మెల్యేలు..అటు వైసిపి సోషల్ మీడియా రాష్ట్రంలో ప్రచారాన్ని చేపట్టారు. అదే విధంగా వ్యంగ్య కార్టూన్లు సోషల్ మీడియా హల్‌చల్ చేసే విధంగా ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రతిపక్షాలకు బహిరంగానే సవాల్ విసిరారు. దీన్ని పరిగణలోకి తీసుకున్న వైసిపి సోషల్ మీడియా పేద,పెత్తందార్ల మధ్య పోటీ ఉన్నట్లుగా కార్టూన్లు వేసి సోసల్ మీడియాలో హల్ చేసే విధంగా పోస్టు చేయడంతో వైసిపి శ్రేణులు గ్రామ గ్రామాన పోస్టల్, ఫ్లెక్సీలు వేయడానికి సిద్ధమవుతున్నట్లుగా సమాచారం. దీనికి ఉదాహరణగా రాజధాని ప్రాంతంలో పేదలే నివసించకూడదన్న భావనతోనే టిడిపి నేతలు కొందరు రైతులతో న్యాయ స్థానాలను ఆశ్రయించే విధంగా టిడిపి పన్నాలు మొదలు పెట్టిందన్నారు. ఈ విషయం పేదలకు అర్థం అయ్యే విధంగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టినట్లుగా తెలుస్తోంది. ప్రధానంగా గ్రామీణ పేదలను లక్ష్యంగా చేసుకుని కార్టూన్లు ప్రచార కార్యక్రమాలను చేపడుతోంది. ఈ మేరకు పార్టీ శ్రేణులను సిద్ధం చేయడమేకాకుండా నియోజక వర్గాలలో ఉన్న సోషల్ మీడియాను వినియోగించుకోవాలని సూచించింది. అదే విధంగా నియోజకవర్గం ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేసి ప్రత్యర్థులు కోలుకో లేకుండా చేయాలని అధిష్ఠానం ఆదేశించింది.

**కోటి పేద కుటుంబాలపైనే గురి:**

రాష్ట్రంలో కోటి పేద కుటుంబాలపైన ప్రధానంగా వైసిపి గురి పెట్టినట్లు సమాచారం అందుతోంది. నాలుగు సంవత్సరాల వైసిపి పాలనలో సుమారు 21 శాతం పేదలను ఆకట్టుకునేందుకు వైసిపి అధినేత అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి నేరుగా వారి అకౌంట్లలోకి నగదు చెల్లిస్తున్నతరుణంలో వారిని ఆకట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధిష్ఠానంఆదేశించింట్లుగా సమాచారం అందుతోంది.

**టిడిపి,వైసిపి పాలనకు వ్యత్యాసం తెలపాలని ఆదేశం:**

2014 నుంచి 2019 వరకు టిడిపి చేసిన పాలనకు 2019 జూన్ నుంచి ఇప్పటి వరకు వైసిపి పాలనలో జరిగిన వ్యత్యాసం గురించి ప్రజలకు వివరించాలని అధిష్ఠానం ఆదేశించనట్లు తెలుస్తోంది. 2014 నుంచి 2019 మే వరకు టిడిపి పాలనలో జరిగిన అవనీతి గురించే కాకుండా అప్పటి జన్మభూమి కమిటీలు చేసిన అరాచకాలను ప్రజలకు తెలియాలి. జగన్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన వాలంటవీర్ల వ్యవస్థ ఎలాగుందే పూసకుచ్చినట్లు వివరించాలని ఆదేశాలు ఉన్నాయి. అదే విధంగా ఫెన్షన్ ను నేరుగా ఇంటికే వచ్చి ఇస్తున్న విధానం పట్ల ఫించన్ దారులు చూపిస్తున్న మమకారం వైసిపికి ఓట్లు పడే విధంగా చూసుకోవాలని కూడా సూచించారు. గతంలో టిడిపి రూ.50 వేల కోట్ల దాకా సంక్షేమ పథకాలను అందించింది. స్వయం ఉపాది కింద లబ్దిదారులకు లక్షల్లో సాయం అందించే వారు. అదే విధంగా కార్పోరేషన్ల ద్వార రూ.లక్ష నుంచి రూ.25 లక్షల వరకు రుణాలు అందించే వారు.సుమారు 27 రకాల సంక్షేమ కార్యక్రమాలను అందించే వారు. ఇదిఇలావుండగా, వైసిపి ప్రభుత్వం వ్యక్తిగత సాయం అందించడమేకాకుండా, సాంప్రదాయ సంక్షేమ పథకాలను రద్దు చేసింది. ప్రతి కుటుంబానికి వ్యక్తిగతంగా పథకాల సాయం అందే విధంగా చర్యలు తీసుకుంది. గతంలో కంటే భిన్నంగా ఇప్పుడు ఇంటింటికి ఏదో ఒక పథకం వచ్చే విధంగా చేస్తుంది. వీటిలో మహిళలకు పెద్ద పీట వేయడంలో వైసిపి సక్సస్ అయింది. దీనికి అనుగుణంగా ఎమ్మెల్యేలను గడపగడప కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ప్రజల్లో మరింత మైలేజి పొందగలిగింది.

**పార్టీలోని అసంతృప్త గళాలతో భేటీ:**

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అహర్నిశలు కష్టపడిన పార్టీ శ్రేణులు,నేతలు అసంతృప్తిగా ఉన్నారని అధిష్ఠానం గ్రహించింది. వీరిని మళ్ళీ కార్యోన్ముఖులుగా చేసేందుకు వారితో నియోజకవర్గం ఎమ్మెల్యేలు భేటీ కావాలని అధిష్ఠానం ఆదేశించినట్లు తెలుస్తోంది.త్వరలో వారితో భేటీ కానున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా పల్నాడు జిల్లాలోని అనేక మంది వైసిపి ఎమ్మెల్యేలపై అసంతృప్తిగా ఉన్న నేపథ్యంలో వారితో కూడా మాట్లాడే అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి. ఇప్పటికే జిల్లాలో చిలకలూరిపేట విషయంలో ఒక వ్యూహం ప్రకారం అభ్యర్థిని మార్చిన నేపథ్యంలో నర్సరావుపేట విషయంలో అసంతృప్తి విషయమై ఎంపి విజయసాయిరెడ్డి చర్చించి సయోధ్య చేసిన క్రమంలో నర్సరావుపేట అభ్యర్థిగా మళ్ళీ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి ఇచ్చారు. అదే విధంగా మిగిలిన నియోజకవర్గాలలోని అసమ్మతిని కూడా అదే విధంగా చల్లార్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# సంక్రాంతి లక్కీ డ్రా పేరుతో కోట్లల్లో వసూలు






సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లిలో వైసిపి నేతల కాసుల కక్కుర్తి పడి, వైఎస్సార్ సంక్రాంతి లక్కీ డ్రా పేరుతో కోట్లల్లో వసూలు చేస్తున్నారని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజక వర్గ ఇన్చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ ఆరోపించారు. నియోజకవర్గంలో విచ్చలవిడిగా టిక్కెట్ల అమ్మకాలు జరుపుతున్నారని, టిక్కెట్ కౌంటర్స్ గా సచి వాలయలు మారాయని ఆయన ఎద్దేవా చేశారు. వాలెం టిర్స్ ద్వారా టిక్కెట్ ల విక్రయాలు... లక్కీ డ్రా టికెట్ కు వృద్దుల పెంచన్లో 100 రుపాయలు కట్...వంద రూపాయల లక్కీ డ్రా లో బంగారపు వస్తువులు, ట్రాక్టర్లు కార్లు , మరియు బైకులతో ఎర.. ఇలా అనేక కార్యక్ర మాలకు అధికార పార్టీ నాయకులు పాల్పడుతున్నారని కన్నా ఆరోపించారు. కన్నా లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో సత్తెనపల్లి నియోజకవర్గ స్థాయి పురుషుల కబడ్డీ పోటీలు, మహిళల ఇన్విటేషన్ టోర్నమెంట్ పట్టణంలోని రఘురాం నగర్ విద్యా కేంద్రం లో సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, జనసేన పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయ కర్త బొర్రా వెంకట అప్పా రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా... నరేంద్ర కుమార్ మాట్లాడుతూ.. మన దేశంలో నిరుద్యోగ యువత ఎక్కు వగా మన రాష్ట్రంలోనే ఉందన్నారు. గంజాయి సప్లై కి కేరాఫ్ అడ్రస్ గా మన రాష్ట్రం ఉండటం శోచనీ యమన్నా రు. ప్రతిభ ఉన్న యువత యువకులకు ఈ రాష్ట్రంలో ఉద్యోగమే లేదని ఆవేదన వెలిబుచ్చారు. చివరకు ప్రభుత్వ కళాశాలలో కూడా మెడికల్ సీట్లు అమ్ముకున్నారని ఆయ న ఆరోపించారు. జల వనరుల శాఖ మంత్రిగా ఉన్న అంబటి రాంబాబు కనీసం పంటలకు సాగునీరు అం దించలేక పోయారన్నారు. సంక్రాంతి పండుగను పుంస్కరించుకొని యువతను ప్రోత్సహించే విధంగా ఆటల పోటీలను నిర్వహించడం అభినందనీ యమన్నారు. యు వతి- యువకులలో ఉత్సాహాన్ని పెంపొందించిన వారమ వుతా మని, క్రీడల ద్వారా యువతకు మంచి భవి ష్యత్తు ఉంటు oదని అన్నారు. కబడ్డీ పోటీలలో పాల్గొనే ప్లేయర్లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజ కవర్గ పరిశీలకులు తాతా జయప్రకాష్ నారాయణ, జన సేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబశివరావు, టీడీపీ నాయకులు ఎల్లినేడి రామస్వామి, చౌట శ్రీనివాసరావు, ఆతుకూరి నాగేశ్వరరావు, తోట అంబిక, పిడి దాసరి కోటేశ్వరరా వు, జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మి శెట్టి సాంబశివరావు, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు బత్తుల కేశవ, సత్తెనపల్లి, ముప్పాళ్ళ మండల అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరావు, సిరిగిరి పవన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన పెన్షన్లు పంపిణీ కార్యక్రమం





ఈపూరు, మేజర్‌న్యూస్

మండలంలోని చిట్టాపురం గ్రామం నందు నూతనంగా నిర్మించిన వైయస్సార్ రైతు భరోసా కేంద్రం మరియు వైయస్సార్ హెల్త్ సెంటర్ నూతన భవనాలను సోమవారం శాసనసభ్యులు బొల్లా బ్రహ్మానాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభిం చారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల కు నాడు-నేడు పథకం ద్వారా నిర్మించిన కాంపౌ ండ్ వాల్ ను ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శాసనసభ్యులు మాట్లాడు తూ ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన విధానం ను తీసుకొచ్చి, 1 లక్ష 30వేల మందికి పైగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, ప్రతి సంక్షేమం ను గడప ముందుకు తీసుకొచ్చిన, ఎలాంటి సమస్యలు అయిన మీ గ్రామాలంలోనే పరిష్కార అయ్యే విధంగా చర్యలు తీసుకునేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ ఈ గ్రామ పరిపాలన విధానం తీసుకొచ్చారని తెలిపారు. గత ప్రభుత్వం లో ఎలాంటి సమస్యలు అయిన మండలం లో ఉన్న మండల కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరాగాల్సిన అవసరం ఉందని,నేడు అలాంటి పరిస్థితి లేకుండా వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రతి ఒక్కరికీ నవరత్న పథకాలు అందాలని నేరూగా వారి ఖాతాల్లోకే డబ్బులను జమజేస్తున్నాం అని గర్వంగా చెప్పుకునేలా పరిపాలన చేస్తున్నామ్మన్నారు. వైయస్ రాజశేఖర రెడ్డి ఆనాడు సుపరిపాలన అందిస్తే, నేడు వారి బిడ్డగా మరో ముందు అడుగు వేసి ప్రజలకు మరింత చేరువగా పాలన విధానంలో నూతన ఓరవడిని తీసుకొచ్చింది వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధికారం లోకి వస్తే పేదవారు ధనికులు అవాతారని పెత్తందారులు అందరూ ఒక్కటౌతున్నారని తెలిపారు. ప్రజలు గమనించాలి అభివృద్ధి కి, సంక్షేమం కు ప్రజా మద్దత్తు తెలపాలని కోరారు. అనంతరం వైయస్సార్ పెన్షన్ కానుక ద్వారా అర్హులైన వారికి, మరియు నూతనంగా మంజూరైన పెన్షన్ లను అర్హులైన వారికి 3వేల రూపాయల పెన్షన్ ను పంపిణీ చేశారు. అనం తరం జగనన్న భూ రక్ష సమగ్ర భూ సర్వే లో భాగంగా రైతులకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అధికారులు, వైఎస్ఆర్సిపికార్యకర్తలు,పెన్షన్‌దారులు పాల్గొన్నారు.

## 40,000 విలువ గల లాప్టాప్ పేద విద్యార్థినికి అందజేత



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తనపల్లి పట్టణం 30వ వార్డులో నివసిస్తున్న పి నాగజ్యోతి కంప్యూటర్ సైన్స్ లో మూడో సంవత్సరం చదువుతుంది. చదువులో బాగా రాణిస్తూ ఆర్థిక ఇబ్బంది వల్ల లాప్టాప్ కొనలేని స్థితిలో ఉంది. తనకు లాప్టాప్ కావాలని వార్డు ఇన్చార్జి ఉల్లంగల ప్రసాద్‌ని కలిసి నాగజ్యోతి అడగ డం జరిగింది. ప్రసాద్ వెంటనే నాగజ్యోతి అభ్యర్థనను హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణకు తెలియజేశారు. కొత్త రామకృష్ణ, హాస్పటల్ సూపరిడెంట్ లక్ష్మణరావు సహకారంతో ఈ లాప్టాప్ ని నాగజ్యోతికి అందజేయడం జరిగింది. కొత్త రామకృష్ణ మాట్లాడుతూ.... అన్ని దానాల్లో కల్లా విద్యా దానం ఎంతో గొప్పదని, ప్రతి సంవత్సరం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కొంతమంది పిల్లల్ని దత్తత తీసుకొని విద్యాదానం చేస్తుంటామని అందులో భాగంగా లాప్టాప్ నాగ జ్యోతి కి అందజేయడం జరిగిందని తెలిపారు. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సూపరిడెంట్ లక్ష్మణరావు, గైనకాలజిస్ట్ సుజాత, నర్సింగ్ సూపరిడెంట్ రాధ, వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ వల్లేం నరసింహారావు, సోషల్ మీడియా ఇంచార్జ్ సాయి పాల్గొన్నారు.

## వివేకం, సామాజిక భాధ్యతతో కూడిన విద్య అవసరం: మాగులూరి భాను ప్రకాష్



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

గారపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు సోమవారం ఎన్నారై మాగులూరి భాను ప్రకాష్ మోడల్ ప్రశ్నపత్రాలతో కూడిన స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా భాను ప్రకాష్ విద్యార్థులకు స్కూల్ టీచర్ల సమక్షంలో ప్రేరణా తరగతులలో కూడిన ముఖా ముఖి నిర్వహించారు. గారపాడు స్కూల్ పూర్వ విద్యార్థిగా ఇక్కడకు రావటం ఎప్పుడూ చాలా ఆనందమని, ఆ రోజుల్లో ఈ పాఠశాల అందుబాటులో ఉండటం వల్లనే చేదువుకోగలిగామని తెలిపారు. విద్యార్థులు కష్టపడి ఉన్నత లక్ష్యంతో చదవాలని.. తల్లి దండ్రులు రేయింబగలు కష్టించి ఎన్నో ఆశలతో పిల్లలు ప్రయోజకులు కావాలని కోరుకుంటారని, విద్యార్థులు కూడా క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ.. ప్రలోభాలకు లోను కాకుండా ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని కోరారు. చదువుతో బాటు తల్లిదండ్రులు, గురువులు,పెద్దల పట్ల మర్యాద.. విజ్ఞానంతో కూడిన విచక్షణ అలవ ర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివనాగేశ్వరావు కూడా పాల్గొన్నారు.

# నష్టపోయిన రాష్ట్రం ఏదైనా ఉందంటే అది ఆంధ్రప్రదేశ్ మాత్రమే: కొమ్మాలపాటి



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం చెంది ఒకరి వల్ల నష్టపోయిన రాష్ట్రం ఏదైనా ఉందంటే అది ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని పెద్దకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ పేర్కొన్నారు. పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ శాఖను మూసివేశారని, దీని వలన హార్టికల్చరల్ రైతు రోడ్డున పడ్డాడని, ధాన్యం రైతు దగాపడ్డాడని ఆవేదన వెలిబుచ్చారు. రాష్ట్రంలో రోజుకు ముగ్గురు కౌలు రైతుల ఆత్మహత్యలు, అన్నదాత ఆక్రందనలు, దేశంలోనే కౌలు రైతుల ఆత్మహత్యలలో రాష్ట్రాన్ని రెండో స్థానంలో, రైతు ఆత్మహత్యల్లో మూడో స్థానంలో, రైతు అప్పులలో మొదటి స్థానంలో నిలిపిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని ధ్వజమెత్తారు. జగన్ పాలనలో ప్రధాన బాధితులు యువత ఉద్యోగ అవకాశాలు లేక యువత పెడదారి పట్టి చెడు వ్యసనాలకు బానిసలు అయ్యారని,రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రగా మార్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని మండి పడ్డారు. రాష్ట్రంలో సంక్షేమం నిల్, సంక్షోభం ఫుల్, విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలు, చెత్త పన్ను, అనేక రకాల పన్నుల భారంతో ప్రజల రక్తాన్ని పీల్చుతూ, తానేదో ఉద్ధరిస్తున్నానంటూ మాయ చేస్తున్నా డని, నాసిరకం మందు అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాడని, ఇసుక దోపిడీ వలన కార్మికుల పొట్టకొట్టి రోడ్డున పడేసాడని దుయ్యబట్టారు. చంద్రబాబు నాయుడు కట్టిన టిట్కో ఇళ్లకు రంగులేసుకున్నారని , 2014 నుంచి 18 వరకు ఎన్టీఆర్ హౌసింగ్ ద్వారా మం జూరైన ఇళ్లకు తానేదో ఇచ్చినట్లుగా ఫ్లకార్ట్స్ మంజూరు చేస్తాడని, తమ పొలాలకు సంబంధిం చిన పట్టాదారు పాస్ పుస్తకాలు పై తన బొమ్మను వేసుకుంటాడని, చివరకు హద్దురాళ్లకు కూడా తన బొమ్మను వేసుకుంటాడని, సొమ్ము మనది సోకు జగన్మోహన్ రెడ్డిది అన్నట్లుగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. తాను ఇక్కడ ఇల్లు కట్టుకున్నాను అమరావతి రాజధానిగా ఉంటుందని చెప్పి, అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని మూడు ముక్కలాట ఆడి, రాజధాని లేకుండా చేయడమే కాకుండా సిపిఎస్ రద్దు పేరుతో ఉద్యోగులను, మద్యనిషేధం పేరుతో మహిళలను, మోసగించి మాట తప్పి మడం తిప్పాడని, ఇదేనా జగన్మోహన్ రెడ్డి కి ఉన్న విశ్వసనీయత అని నిలదీశారు. ఈ విధంగా రాష్ట్రంలోని ప్రజలందరినీ అన్ని వర్గాల వారిని మోసగించి ప్రజావిశ్వాసాన్ని కోల్పోయార న్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం లో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కన్నుల లా ఉండేవని ,90 రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని మరల అమరావతి పునర్నిర్మాణం జరుగుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

# వచ్చే ఎన్నికల్లో తెదేపా విజయాన్ని ఎవరూ ఆపలేరు: మాజీ మంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట మేజర్‌న్యూస్

వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరని, తెదేపా-జనసేన కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నారు మాజీమంత్రి, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. తమకూటమి గెలుపు రాష్ట్రానికి చారిత్రక అవసరమని, అదే రాష్ట్రానికి శ్రీరామ రక్ష కూడా అన్నారు ప్రత్తిపాటి. చిలకలూరిపేట 13, 14, 17, 18వ వార్డుల్లో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే మినీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా అమలు చేయనున్న పథకాల గురించి వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. వైకాపా ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించారు. అనంతరం తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలతో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ తెలుగుదేశం-జనసేన ప్రభుత్వం ఏర్పడాలని రాష్ట్ర ప్రజలు నిర్ణయానికి వచ్చేశారని స్పష్టం



చేశారు. లక్ష మందితో సభలు పెట్టాలని చంద్రబాబు పిలుపునిస్తే కనిగిరి, తిరువూరు, ఆచంటలో 2లక్షలకుపైగా జనం తరలి రావడమే అందుకు ఉదాహరణ అన్నారు. రాష్ట్రంలో జగన్ పాలనలో బీసీలు, ఎస్సీలు దగాపడ్డారని మీ బిడ్డనంటూ సీఎం జగన్ అన్ని వర్గాలను మోసం చేశారని మండిపడ్డారు. వైకాపా పాలనలో మోసానికి గురికాకుండా ఎవరైనా ఉన్నారంటే జగన్‌రెడ్డి, ఆయన కుటుంబసభ్యులు మాత్రమే అన్నారు ప్రత్తిపాటి. మోసకారి మాటలు నమ్మి 2 చేతులతో వైకాపాకు ఓటేసిన ఉద్యోగులైతే మరీ తీవ్రంగా నష్టపోయారని, కనీసం తమకు జరిగిన, జరుగుతున్న అన్యాయాలపై గొంతెత్తలేని దుస్థితిలోఉన్నారని వ్యాఖ్యానించారు. చిత్ర విచిత్ర వేషాలతో మీ బిడ్డనంటూ అధికారం కోసం కాళ్లవేళ్లా పడేందుకు చూస్తారని ఎద్దేవా చేశారు. బతుకుబండి సాగక జగన్‌కు ఓటేసిన వర్గాలే రోడ్డు ఎక్కుతున్నాయని, పెరిగిన విద్యుత్, ఆర్టీసీ ఛార్జీలు, నిత్యావసర సరకుల ధరలతో పేదలపై మోయలేని భారం పడుతోంద న్నారు. నాసిరకం మద్యం విక్రయాలతో ఆడబిడ్డల మాంగల్యాలు తెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 2 లక్షలమందికిపైగా మహిళలు అఘాయి త్యాలకు బలయ్యారని ఆరోపించారు. వైకాపా ప్రభుత్వం వల్ల రాష్ట్రం సర్వనా శనమైందని.. వైకాపాను సాగనంపకపోతే పేదలందరూ నిరుపేదలకు మారే ప్రమాదం ఉందన్నారు. పేదల తల రాతలు మారాలన్నా, అన్నివర్గాల వారికి రక్షణ ఉండాలన్నా, ఇంటింటికీ సురక్షిత మైన తాగునీరు, ప్రతి రైతులు ఏడాదికి రూ.20వేల సాయం, మహిళలకు నెలకు రూ. 1500స్త్రీ నిధి, కేటగిరీలను బట్టి రూ.10వేల పింఛన్లు, ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు, ప్రతినిరుద్యోగికి నెలకు 3వేల రూపాయల సాయం ఇవన్నీ అందాలంటే చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిందే అని ప్రత్తిపాటి అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలంటే ఏకైక మార్గం తెదేపా-జనసేన ప్రభుత్వమే రావడమేనని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్, తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ ఇంటింటి ప్రచారం



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్:

కాంగ్రెస్‌పార్టీ మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ఆలుగురాజు పల్లి, హస్నాబాద్ తండా, కొప్పునూరు, బెల్లంకొండ వారి పాలెం,సుబ్బారెడ్డి పాలెం, నాగులవరం, చింతల తండా గ్రామాలలో ఇంటింటికి తిరిగి రాహుల్ గాంధీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఈ గ్యారెంటీలను అమలు చేస్తామని దాదాపు 1000 కుటుంబాల వారికి నేరుగా కలిసి తెలియజేశారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తానని రామచంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మండల పార్టీ అధ్యక్షుడు గాదే పుల్లారెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు వంగపాటి నాగ రాజు, పట్టణ నాయకులు కాజీ నాయక్, రామారావు, నాగ్రవలి,బాజి కొమ్ము కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి నీరు విడుదల



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువ నుండి త్రాగునీటి అవసరాలు తీర్చుటకు కాలువ ఐదవ గేటు నుంచి నీరు విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ నీటిపారు దల శాఖ అధికారులు సీ.ఈ మురళీధర్ రెడ్డి ఈరోజు సాయంత్రం 5:30కు నాగార్జునసాగర్ డ్యాం నుండి నీటిని విడుదల చేశారు. నీటి విడుదల 11 రోజులు వరకు కొనసాగుతుంది. ఈ11రోజులలో 5 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నట్లు సీ.ఈ మురళీధర్‌రెడ్డి తెలిపినారు. నీటిని విడుదల చేసే సమయంలో కృష్ణానది మేనేజ్మెంట్ బోర్డు మెంబర్ అజయ్‌కుమార్ గుప్తా పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో డి.ఈ మురళీధర్, జే.ఈ.ఈ బాబు మియా, ఏ ఈ యుగంధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లెల రాజేష్ అన్నకు పేద, నిరుపేద, కార్మికుల దీవెనలు

### విజయవంతంగా నడుస్తున్న జగనన్న ఉచిత భోజన క్యాంటీన్



చిలకలూరిపేట మేజర్‌న్యూస్

నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ఆధ్వర్యంలో చిలకలూరిపేట పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్‌లో ఏర్పాటుచేసిన జగనన్న ఉచిత భోజన క్యాంటీన్ విజయవంతంగా కొనసాగుతోంది. ప్రతి రోజూ వందలాదిమంది ఆకలితో ఉన్న పేద, నిరు పేదలు, యాచకులు, కార్మికులు క్యాంటీన్‌కు వచ్చి భోజనం చేసి మల్లెల రాజేష్‌నాయుడుని మనసారా ఆశీర్వదిస్తున్నారు. సుభానినగర్ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ యువత బాజి, ముల్లా, కరిముల్లా, సలాం, సుభాని, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారు.

## టీడీపీ నేతలపై బైండోవర్ కేసులు



మాచర్ల రూరల్, మేజర్‌న్యూస్:

మాచర్ల మండల పరిధిలోని కొప్పునూరు గ్రామానికి చెందిన 17 మంది టీడీపీ నేతలపై బైండోవర్ కేసులు నమోదయ్యాయి.సోమవారం టీడీపీ నేతలను మాచర్ల తాహశీల్దార్ కార్యాలయంలో హాజరుపరిచారు. సార్వ త్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

## రాష్ట్రంలో రైతు పరిస్థితి అత్యంత దయనీయం..!



### మాజీ మంత్రి "కన్నా" ఆవేదన

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్:

వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ రాష్ట్రంలో రైతు పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆవేదన వెలిబుచ్చారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కన్నా మాట్లాడారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో అతివృష్టి- అనావృష్టి మధ్య రైతులు కొట్టుమిట్టాడుతుంటే వారిని పట్టించుకునే నాధుడే కరువయ్యారని విమర్శించారు. మన దేశంలో రైతు గణాంకాలను బట్టి చూస్తే.. ఆత్మహత్యలు చేసుకున్న రైతులు మన రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో ఉండగా, కౌలు రైతులు తృతీయ స్థానంలో ఉన్నారని, అప్పులు పాలైన రైతులు ప్రథమ స్థానంలో ఉన్నారని కన్నా తెలి పారు. ఇది జగన్ ప్రభుత్వం సాధించిన అరుదైన రికార్డు అని ఆయన ఎద్దేవా చేశారు. రివర్స్ టెండర్ పేరుతో పోలవరాన్ని పూర్తిగా నాశనం చేశారన్నారు. చంద్రబాబు హయాంలో చేపట్టి పూర్తిచేసిన పట్టిసీమను నేడు ఎండబెట్టారని విమర్శించారు. తాను అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు అన్నిం టిని పూర్తి చేస్తానని చెప్పిన జగన్, నేడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. గోదావరి- పెన్నా నదుల అను సంధానం పూర్తిగా మట్టి కరిపించారని విమర్శించారు. సీఎం జగన్, ఇసుక -మద్యంలో అక్రమంగా సంపాది ంచిన సొమ్మును రైతులకు పంచి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సంక్రాంతి సంబరాలు పేరుతో అక్ర మంగా కోట్ల రూపాయలు వసూలు చేసి దోచుకుంటు న్నారు. వీళ్ళు ప్రజా ప్రతినిధులు.. అని ఆయన ప్రశ్నిం చారు. సత్తెనపల్లికి చెందిన ఒక కాంట్రాక్టర్ కు సంక్రా ంతి కూపన్లు అప్పగించి, వాటిని అమ్మి పెట్టాలని కోరగా... ఆ కాంట్రాక్టర్ చేసేది లేక 50వేల రూపా యలు సమర్పించుకున్నారని "కన్నా" పేర్కొన్నారు. ప్రజలను దోచుకొని సంక్రాంతి సంబరాలు చేయమని ఎవరు చెప్పారు..!? వీళ్ళకి అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి పూజల చిన వెంకటకోటయ్య, నాయకులు బత్తుల వెంకటస్వామి, బత్తుల ఆదినారాయణ పాల్గొన్నారు.

## 10వ వార్డులో పింఛన్లు పంపిణీ

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

పట్టణంలోని పదో వార్డులో కొత్తగా వచ్చిన వైయస్సార్ పింఛన్ల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి విచ్చేసి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విడతల వారీగా 3000 పింఛన్లు ఇస్తున్న ఏకైక ముఖ్య మంత్రిగా భారతదేశంలో జగన్మోహన్ రెడ్డి చరిత్రకెక్కా రన్నారు. అలాగే ఆయన బాటలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీసమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు నడుస్తున్నార న్నారు. ఈసందర్భంగా పించన్‌దారులకు స్వీట్లు పంపిణీ



చేసారు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ అబ్దుల్‌గని, షేక్ సైదా, పటాన్ మస్తాన్ వలి, షేక్ వలి, షేక్ ఖాజావలి, షేక్ అహ్మద్, వెంకటరెడ్డి, షేక్ సలీమా సచివాలయ సిబ్బంది, వాలంటరీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లెప్రసి కాలనీలో దుప్పట్లు పంపిణీ



మాచర్ల, మేజర్‌న్యూస్

మాచర్ల నియోజకవర్గ క్రైస్ట్ పల్నాడు పాస్టర్స్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో సోమవారం లెప్రసీ కాలనీలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు పాస్టర్ మేడి యాకోబు వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ జొన్నలగడ్డ దాసు సెక్రటరీ కుక్కమోడీ యోహాను ట్రెజరర్ బొనిగే పీటర్ పాల్ టౌన్ ప్రెసిడెంట్ మాచర్ల రవిబాబు సెక్రెటరీ కటికల మరియదాసు ఫెలోషిప్ మెంబర్స్ పాల్గొన్నారు.

## వివేకానంద స్కూల్లో ముగ్గుల పోటీలు



పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్

వివేకానంద పబ్లిక్ స్కూల్లో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు మేనేజింగ్ డైరెక్టర్ రామకృష్ణ తెలిపారు. సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని పాఠశాలలోని విద్యార్థినిలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ఏడవ తరగతి విద్యార్థులు లాస్య , కార్తీక్ రెండవ బహుమతిగా 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ముంతాజ్ గెలుచుకు న్నారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మకతను, నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ పోటీలు తోడ్పడతాయన్నారు. అలాగే మన సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు అలవాటు చేసెందుకు దోహదం చేస్తాయి అన్నారు. ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన విద్యార్థినులను ఆయన అభినందించారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ



వెల్దుర్తి, మేజర్‌న్యూస్

శ్రీ రామ కృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో సోమవారం వెల్దుర్తి మండలం, వెల్దుర్తి గ్రామంలోని హారికా మోడల్ స్కూల్ లో 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన మోడల్ స్టడీ పుస్తకాలను ఉచితంగా అందచేసినట్లు శ్రీ రామకృష్ణా సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన 10వ తరగతి స్టడీ మెటీరియల్ ను ఒక సాఫ్ట్వేర్ ఉద్యోగి ఉచితంగా అందజేసినట్లు గోవిందరెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ యస్.యస్.సి స్టడీ మెటీరియలను మాచర్ల నియోజకవర్గంలోని అన్ని జిల్లా పరిషత్ పాఠశాలలు, కస్తూరిభా బాలికల పాఠశాలలు మరియు సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ఉచితంగా అందజేయునట్లు తెలిపారు. కావున ఈ అవకాశాన్ని విద్యార్థులందరు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూలు డైరెక్టర్ హారికా, శ్రీ రామకృష్ణ సేవా సమితి సభ్యులు మహేష్ రెడ్డి, గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రవి, రిటైర్డ్ హెడ్ మాస్టర్ ముత్యాల పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ రాష్ట కార్యనిర్వాహక కార్యదర్శి గా"యెల్లినేడి"



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా సత్తెనపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్, యెల్లినేడి రామస్వామిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చంనాయుడు నియామకపు లేఖను పంపారు. తనను ఈ పదవికి ఎంపిక చేసినందుకు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకి, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి, రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చంనాయుడుకి, సత్తెనపల్లి నియోజకవర్గ ఇంఛార్జి కన్నా లక్ష్మీనారాయణకి ధన్యవాదాలు తెలుపుకుంటు, ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని యెల్లినేడి రామస్వామి చెప్పారు. రామస్వామి నియామకాన్ని హర్షిస్తూ నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలియజేశారు.

# ప్రకృతి వ్యవసాయం- ప్రజలకు ఆరోగ్యం: బికె అమల కుమారి




నరసరావుపేట, మేజర్‌న్యూస్

ప్రకృతి వ్యవసాయం కార్యాచరణ ప్రణాళిక-2024 కార్యక్రమం నరసరావుపేట లో సోమవారం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమల కుమారి అధ్యక్షతన జరి గింది . ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృ తి వ్యవసాయం చిలకలూరిపేట యడ్లపాడు నాదెం డ్ల రొంపిచర్ల మరియు నరసరావుపేట మండ లాల్లో22 గ్రామాలలో 6191ఎకరాలలో ఏ గ్రేడ్, ఏటీఎం మోడల్స్ వేయడం జరిగిందని వివరిం చినారు. 9 సార్వత్రిక సూత్రాలను ప్రతి రైతు తమ పొలములో అమలు చేయాలని సూచించారు. భూమిని 365 రోజులు కప్పి ఉంచడం ద్వారా భూమి సారవంతం అవుతుంది అని సూచించడం జరిగింది. పలు రకాల పంటలు వేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయంతో పాటు పురుగు తెగులు ఉధృతి తగ్గుతుందని సూచించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయంలో పురుగు తెగులు నివారణకు సహజంగా లభించే కషాయాలను ఉపయోగించాలని సూచించడం జరిగింది. ప్రతి ఒక్క రైతు వ్యవసాయంలో పశువులను అనుసం ధానం చేసుకోవాలని సూచించడం జరిగింది అంతేకాకుండా దేశీ విత్తనాలను ఉపయోగించాల ని దాని ద్వారా పురుగు తెగులు ఉధృతి తగ్గుతుం దని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరస రావుపేట మండల సమైక్య ప్రెసిడెంట్ వెంకా యమ్మ మాట్లాడుతూ ప్రతి రైతు ఈ ప్రకృతి వ్యవసా యం చేయాలని సూచించడం జరిగింది ప్రతి మహిళా తప్పనిసరిగా కిచెన్ గార్డెన్స్ వేసుకునేలా చూస్తామని చెప్పడం జరిగి ంది ప్రకృతి వ్యవసాయం చేయడానికి అవసర మైన ఆర్థిక సహాయం మా మహిళా సమైక్య నుండి రైతులకు అందజేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి అభ్యుదయ రైతు బి ఈశ్వర్ రెడ్డి,జిల్లా NFAS, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు మహిళా సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులుగా గాంధీ



గురజాల, మేజర్‌న్యూస్

అఖిల భారతీయ యాదవ మహాసభ పల్నాడు జిల్లా అధ్యక్షులుగా సిద్ధాడపు గాంధీని నియమిస్తూ సోమవారం నియామక పత్రాన్ని యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు లాక వెంగళరావు యాదవ్ సిద్ధాడపు గాంధీకి అందజేశారు. ఈ సందర్భంగా వెంగళరావు మాట్లాడుతూ గాంధీ గత 15 సంవత్సరాలుగా అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి గుంటూరు జిల్లాలో సహాయ సహకారాలు అందించి, యాదవ హక్కుల కోసం పనిచేశారని, జిల్లాస్థాయిలోను అనేక యాదవ సమస్యలపై పనిచేస్తూ సంఘాన్ని పటిష్ట పరుస్తూ పలుకు కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. యాదవ్ సంఘ నిర్మాణాన్ని మరింత పటిష్ట పరిచి, విస్తృత పరిచేందుకు, యాదవుల అభివృద్ధి కొరకు మరింత కృషి చేస్తారని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. తన నియమాకానికి సహకరించినరాష్ట్ర నాయకులకు గాంధీ కృతజ్ఞతలు తెలిపారు.

## వెంకటసుబ్బమ్మకు ఘనంగా నివాళులర్పించిన మల్లెల రాజేష్ నాయుడు



చిలకలూరిపేట మేజర్ న్యూస్

చిలకలూరిపేట మునిసిపాలిటీలో వీలీన గ్రామం గణపవరంలో కటకంశెట్టి బాపయ్యఅత్తగారు కొతారి వెంకటసుబ్బమ్మ పరమపదించారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు గ్రామానికి వెళ్లి వెంకటసుబ్బమ్మభౌతికకాయం వద్ద నివాళి అర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, మునిసిపల్ వైస్ ఛైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ తులం సుధాకర్, మాజీ ఉపసర్పంచ్ గాలి బుచ్చయ్య, గాలి హనుమంతరావు, తులం వెంకయ్య, గువ్వల వెంకటేశ్వర్లు, సాపా సైదావలి, కొచ్చర్ల కిషోర్, పందుల బుల్లబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## అన్నపురెడ్డి నాగార్జున మృతికి నివాళులర్పించిన పతిపాటి పుల్లారావు, తోట రాజ రమేష్



చిలకలూరిపేట మేజర్ న్యూస్

పట్టణంలోని 26వార్డు నందు తెలుగుదేశం పార్టీ కార్యకర్త అన్నపురెడ్డి నాగార్జున మృతి చెందగా అక్కడికి విచ్చేసి వారి పార్థివ దేహానికి ఘన నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు , జనసేనా పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజరమేశ్ , తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు , పల్నాడు జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి , యూనిట్ ఇంచార్జ షేక్ మస్తాన్ వలి , మున్సిపల్ మాజి వైస్ చైర్మన్ నజీరున్నిసా బేగం , వార్డు నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు.

### పున్నయ్య మృతి పార్టీకి చేరని లోటు....



చిలకలూరిపేట మండలం గొట్టిపాడు గ్రామానికి చెందిన నాగబైరు పున్నయ్య ఇటీవల మృతి చెందారు వారి పెద్దకర్మ కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు , చిలకలూరిపేట మండలం అధ్యక్షులు జవ్వాజి మదన్ , దండా శ్రీను , దండా ఆంజనేయులు , నాగభైరు వెంకటేశ్వర్లు , నాగబైరు ఆంజనేయులు , గొట్టిపాటి శివయ్య మరియు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు ఇండో ఇజ్రాయిల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభోత్సవం

నరసరావుపేట మేజర్ న్యూస్

ఈనెల 10వ తారీకు పల్నాడు జిల్లా, నకరికల్లు మండలం, గుండ్లపల్లి గ్రామం బాలాజీ నగర్ తాండకు వెళ్ళు మార్గము నందు గల గవర్నమెంట్ ఫామ్ స్థలము నందు 10 కోట్ల వ్యయము తో 25.57 ఎకరములలో ఇండో ఇజ్రాయిల్ ప్రాజెక్టు అయిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను శంకుస్థాపన కార్యక్రమము జరుగుతుందని పల్నాడు జిల్లా, ఉద్యాన శాఖ జిల్లా ఉద్యాన అధికారి బి జె బెన్నీ సోమవారం తెలిపారు.ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రం నందు మిరప మరియు కూరగాయలు అయిన టమాటో, చెర్రీ టమాటో, దోస, వంగ, క్యాప్సికం మరియు ఇతర కూరగాయల యందు పరిశోధనలు జరిపి మేలైన వంగడాలు షేడ్ నెట్ ద్వారా పెంచి రైతులకి అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెంట్ కేంద్రం నందు రైతులకు నర్సరీలో మేలైన యాజమాన్యం పద్ధతుల పాటించటం, క్షేత్ర ప్రదర్శనల ద్వారా నీటి యాజమాన్య పద్ధతులు, ఫర్టిగేషన్ పద్ధతులు, సస్యరక్షణ పద్ధతులు, అత్యున్నత సాంకేతిక వ్యవసాయ పద్ధతులు, పంట కోత అనంతరం పాటించవలసిన యాజమాన్య పద్ధతులపై ప్రదర్శన క్షేత్రాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమం నకు మన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి, మన రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, డాక్టర్ ఎస్. ఎస్. శ్రీధర్ , ఉద్యాన శాఖ కమిషనర్, మరియు మన పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ విచ్చేస్తున్నారు. ప్రాజెక్టు శంకుస్థాపనలో భాగంగా ఇజ్రాయిల్ దేశ ప్రతినిధులు కూడా పాల్గొని, అందరూ సామూహికంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రమునకు శిలాఫలకాన్ని ఆవిష్కరించడం జరుగుతుంది. కనుక పల్నాడు జిల్లా లోని రైతు సోదరులందరూ కార్యక్రమములో పాల్గొని, కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము.

# ఎకానమి

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

## పన్నెండో పంచవర్ష ప్రణాళిక - కేటాయింపులు -లక్ష్యాలు

(గత వారం తరువాయి...)

**11. ఇందిరాగాంధీ మాతృత్వ సహయోగ్ యోజన (ఐజీఎమ్‌యస్‌వై) :** దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న 19 ఏళ్ళు, అంతకంటే ఎక్కువ వయసున్న గర్భిణీ మరియు పాలిచ్చే మహిళలకు సహాయం చేయడానికి 2010లో ఈ పథకాన్ని ఏర్పాటు చేసారు. ఈ పథకం క్రింద 6,000 రూపాయల నగదు, 3000 రూపాయల చొప్పున రెండు విడతలుగా అందిస్తారు. తర్వాత దీనిని ప్రధాన మంత్రి మాతృవందన యోజన పథకంలో విలీనం చేసారు.

**12. స్వావలంబన్ పెన్షన్ యోజన :** అసంఘటిత రంగంలోని సీనియర్ సిటిజన్లను ఆర్థికంగా, సురక్షితంగా, స్వతంత్రంగా ఉండేలా చేయడానికి రిటైర్డ్ లైఫ్ కోసం పొదుపు అలవాటును ప్రోత్సహించడానికి ఈ పథకాన్ని 2010లో ప్రారంభించారు. ఈ పథకం కింద కనీస పెట్టుబడి సంవత్సరానికి 1000 రూ.ల నుండి గరిష్టంగా 12,000 రూపాయలు చెల్లించాలి. లబ్ధిదారునికి 60 సంవత్సరాల వయస్సు దాటిన తర్వాత పెన్షన్ వర్తిస్తుంది.

**13. రాజీవ్ గాంధీ - సబల యోజన పథకం :** కౌమార బాలికల సాధికారత కోసం, మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 1 ఏప్రిల్ 2011లో ఈ పథకాన్ని ప్రారంభించారు. 11 నుండి 18 ఏళ్ళ లోపు బాలికలకు పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్షణ, లైంగిక ఆరోగ్యం, కుటుంబం మరియు పిల్లల సంరక్షణ గురించి అవగాహన కలిగించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం.

**14. రాజీవ్ ఆవాస యోజన (ఆర్ఏవై) :** ఈ పథకం జూన్ 2011లో అమల్లోకి వచ్చింది. పట్టణ పేదలకు గృహవసతి కల్పిస్తూ, భారతదేశాన్ని మురికివాడలు లేని దేశంగా మార్చడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. ఈ పథకం రెండు దశల్లో భాగంగా మొదట జూన్ 2011లో ప్రారంభించగా రెండవదశ పనులుఅమలు కాలం 2013-22గా నిర్ణయించారు.

**15. జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (నేషనల్ రూరల్ లైవ్‌లీహుడ్ మిషన్-ఎన్ఆర్ఎల్ఎమ్) :** పేదరికాన్ని రూపు మాపడానికి 2011లో ఈ పథకాన్ని అమల్లోకి తెచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధిపై దృష్టి సారించి పేదరికాన్ని నిర్మూలించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం.

**ప్రాక్టీస్ బిట్స్ :**

**32. 11వ ప్రణాళిక యొక్క ప్రధాన ఇతివృత్తం ఏమిటి?**
ఏ. సత్వర, సమ్మిళిత వృద్ధిని సాధించడం
బి. సమ్మిళిత వృద్ధి
సి. స్థిరమైన వృద్ధి డి. సమగ్ర వృద్ధి
సమాధానం : ఏ

**33. 11వ ప్రణాళికను ఎవరు రూపొందించారు?**
ఎ. రఘురామన్ రాజన్ బి. కె.సి. పంత్
సి. మాంటెక్ సింగ్ అహ్లూ వాలియా
డి. మధు దండావతే
జవాబు : సి

**34. 11వ ప్రణాళిక లక్ష్య వృద్ధి రేటు, నమోదైన వృద్ధి రేటు కింది వానిలో**
ఎ. 9.5% & 8% బి. 9% & 8.1%
సి. 9% & 7.5% డి. 8.5% & 8%
జవాబు : బి

**35. సెకండరీ విద్యను ప్రోత్సహించడానికి ఏర్పాటైన 'రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్'ను ఏ సంవత్సరంలో ప్రారంభించారు?**
ఎ. 2007 బి. 2008 ఏప్రిల్
సి. 2009 డి.2010 నవంబర్
జవాబు : సి

**36. ధనలక్ష్మీ పథకం ఏ ప్రణాళికలో ప్రారంభించారు?**
ఎ. 7వ ప్రణాళిక బి. 8వ ప్రణాళిక
సి. 10వ ప్రణాళిక డి. 11వ ప్రణాళిక
జవాబు : డి

**37. భారతదేశపు ప్రత్యేక గుర్తింపు అథారిటీ మొదటి అధార్ కార్డును ఎపుడు రూపొందించింది?**
ఎ. 29, ఆగస్టు 2009 బి. 29, సెప్టెంబరు 2010
సి. 29 ఆగస్టు 2010 డి. 29 సెప్టెంబరు 2009
జవాబు : బి

**38. ఇందిరాగాంధీ జాతీయ వితంతువు ఫించను పథకం ఏ ప్రణాళికా కాలంలో ప్రారంభమైనది?**
ఎ. 10వ ప్రణాళిక బి. 9వ ప్రణాళిక
సి. 12వ ప్రణాళిక డి. 11వ ప్రణాళిక
జవాబు : డి

**39. 11వ ప్రణాళికలో కింది ఏ రంగంపై అధిక వనరుల కేటాయింపు జరిగినది?**
ఎ. సాంఘిక సేవలు
బి. పరిశ్రమలు మరియు ఖనిజాలు
సి. సైన్స్ & టెక్నాలజీ
డి. వ్యవసాయం మరియు నీటిపారుదల
జవాబు : ఎ

### పన్నెండో పంచవర్ష ప్రణాళిక (2012-17)

| | |
|---|---|
| ప్రణాళిక వ్యవధి | : 2012-17 |
| ప్రణాళికా సంఘం అధ్యక్షులు | : మన్మోహన్ సింగ్, నరేంద్రమోడీ |
| ఉపాధ్యక్షులు | :మాంటెంగ్‌సింగ్ అహ్లూవాలియా |
| ప్రణాళికా వ్యూహం | : ఎల్‌పిజీ నమూనా |
| వృద్ధిరేటు లక్ష్యం | : 8% |
| సాధించిన వృద్ధి రేటు | : 6.7% |
| ప్రణాళిక ప్రధాన థీమ్ | : సత్వర, సుస్థిర మరింత సమ్మిళిత వృద్ధి |
| అంచనా వ్యయం | : రూ. 80,50,153 కోట్లు |
| వాస్తవిక వ్యయం | : రూ. 76,69,807 కోట్లు |

**12వ ప్రణాళిక- కేటాయింపులు :**

- ఈ ప్రణాళికలో అత్యధికంగా 34.7% సామాజిక సేవలపై కేటాయించారు. శక్తివనరులపై 18.8%, రవాణా, సమాచారం పై 15.7% గ్రామీణాభివృద్ధి పై 6.0%, మరియు 5.5% నిధులను సాగునీటిపై కేటాయించారు.

**12వ ప్రణాళిక - ఇతర లక్ష్యాలు :**

1. వృద్ధి రేటు సామర్థ్యాన్ని 9 నుండి 10%కి పెంచడం
2. నాణ్యమైన విద్య, వైద్య, ఉపాధి కల్పన
3. వ్యవసాయాభివృద్ధిని సాధించడం ద్వారా గ్రామాల్లో మార్పు తేవడం
4. రవాణా సౌకర్యాలను విస్తరించడం
5. ఇందన వనరులను పెంచడం
6. సాంకేతిక, నవకల్పనల వృద్ధి
7. మార్కెట్లో సామర్థ్యాన్ని పెంచడం
8. పర్యావరణ పరిరక్షణ
9. వ్యవసాయేతర రంగాల్లో 50 మిలియన్ల ఉద్యోగాల సృష్టి
10. పాఠశాల నమోదులో లింగ మరియు సామాజిక అంతరాలను తొలగించడం
11. 0-3 సంవత్సరాల వయస్సు గల పిల్లల్లో పోషకాహార లోపాన్ని తొలగించడం
12. అన్ని గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడం

**12వ ప్రణాళిక - వివిధ పథకాలు, కార్యక్రమాలు :**

**1. జాతీయ ఆరోగ్యమిషన్:** పోషకాహార లోపం సంక్షోభాన్ని పరిష్కరించే లక్ష్యంతో 2013లో జాతీయ ఆరోగ్య మిషన్‌ను ప్రారంభించారు.

**2. స్వచ్ఛ భారత్ మిషన్:** 2 అక్టోబరు 2014 స్వచ్ఛభారత్ మిషన్‌ను ప్రారంభించారు. ఈ పథకం దేశంలోని అన్ని గ్రామాలు, జిల్లాలు, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 2 అక్టోబరు 2019 నాటికి దేశంలో 100 మిలియన్లకు పైగా మలవిసర్జన రహితంగా మార్చే లక్ష్యంతో ప్రారంభించారు.

**3. మిషన్ ఇంద్రధనుష్ :** 25 డిసెంబరు 2014లో ఈ పథకాన్ని ప్రారంభించారు. రెండు సంవత్సరాల లోపు పిల్లలకు 12 రకాల ప్రాణాంతక వ్యాధులకు వ్యతిరేకంగా ఉచిత వ్యాక్సిన్‌లను అందించడం ఈ పథకం లక్ష్యం.

**4. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన :** ఈ పథకాన్ని 25 సెప్టెంబరు 2014లో ప్రారంభించారు. ఈ పథకం జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్‌లో భాగం. 2022 నాటికి గ్రామీణ ప్రాంతాల్లోని పేద యువతకు శిక్షణ ఇవ్వడం ద్వారా నైపుణ్యాలను పెంచి, ఉపాధి అవకాశాలను కల్పించడం ఈ పథకం లక్ష్యంగా ఉంది.

**5. దీన్ దయాళ్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజన :** ఈ పథకం 2016లో ప్రారంభమైనది. పట్టణ ప్రాంతాల్లో సంవత్సరానికి 0.5 మిలియన్ల పేదలకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం ఈ పథకం లక్ష్యం. ఈ పథకం ఆజీవిక్ స్థానంలో ఉంది. ఈ పథకం కింద ప్రభుత్వం రూ. 500 కోట్లు కేటాయించింది.

**6. దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ :** ఈ పథకం కింద ఆజీవిక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన పేరుతో 2017-18 ఆర్థిక సంవత్సరం నుండి కొత్త ఉప పథకాన్ని ప్రవేశపెట్టింది.

**7. పడే భారత్ - బడే భారత్ :** ఇది సర్వశిక్షా అభియాన్ పరిధిలో అమలు చేయబడుతున్న దేశవ్యాప్త కార్యక్రమం. దీనిని 2014లో మానవవనరుల శాఖా మంత్రి స్మృతి ఇరానీ ప్రారంభించారు. పాఠ్య ప్రణాళిక 1,2 తరగతులలో చదవడం, వ్రాయడం మరియు పిల్లల్లో గణిత నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యం.

**8. ప్రధానమంత్రి ఆవాస్ యోజన - (అర్బన్) :** ఈ పథకం 25 జూన్ 2015లో ప్రారంభించబడినది. పట్టణ గృహాలకు డిమాండ్ మరియు సరఫరా మధ్య పెరుగుతున్న అంతరాన్ని తగ్గించే ఉద్దేశ్యంతో ప్రారంభించబడిన పథకం. 2022 నాటికి 2 కోట్ల ఇండ్లను నిర్మించాలనే లక్ష్యంతో ప్రారంభించబడినది.

**9. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ) :** గ్రామీణ ప్రాంతాల్లో 'అందరికీ ఇళ్ళు' అనే లక్ష్యాన్ని చేరుకోవటానికి అర్హులైన గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు ఈ పథకాన్ని ఏప్రిల్ 1, 2016లో ప్రారంభించారు. 2024 మార్చి నాటికి ప్రాథమిక సౌకర్యాలతో కూడిన 2.95 కోట్ల పక్కా గృహాలను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**10. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన :** ఈ పథకాన్ని 2016 ఫిబ్రవరిలో ఏర్పాటు చేసారు. ఇది పంట భీమా పథకం. పంటనష్టం జరిగినపుడు రైతులను ఆదుకోవటానికి ఏర్పాటు చేసిన పథకం.

**11. ప్రధానమంత్రి ఉజ్వల యోజన :** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దారిద్ర్యరేఖకు దిగువున నివసిస్తున్న మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించేందుకు ఈ పథకాన్ని 2016లో ఏర్పాటు చేసారు.

**12. సుకన్య సమృద్ధి యోజన పథకం :** సమాజంలో ఆడపిల్లల పట్ల ఉన్న వివక్షతా భావం పోగొట్టేలక్ష్యంతో 2015 జనవరిలో 'బేటీ బచావో-బేటీ పడావో' పాలసీని కేంద్రప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగానే సుకన్య సమృద్ధి యోజనను కూడా ప్రారంభించింది. 10 సం.ల లోపు వయసున్న ఆడపిల్లల తల్లిదండ్రులు ఈ ఖాతాను తెరవవచ్చు. ఇది ఒక ప్రభుత్వ గ్యారెంటీ స్కీమ్. ఖచ్చితమైన రిటర్న్లు ఉంటాయి. వార్షిక వడ్డీరేటు 8%, ఒక ఆర్థిక సంవత్సరంలో కనిష్టంగా రూ.250/-నుండి గరిష్టంగా రూ. 1.5లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు అనగా నెలకు రూ. 12,500/-ల వరకు డిపాజిట్ చేయవచ్చు. 15 సం.ల పాటు ఇన్వెస్ట్ చేయాలి. మెచ్యూరిటీ కాలం 21 ఏళ్ళు. సెక్షన్ 80సి కింద ఆదాయ పన్ను మినహాయింపు ఉంటుంది.

**13. సంసద్ ఆదర్శ గ్రామ యోజన :** ఈ పథకం అక్టోబరు 11, 2014లో ప్రారంభించబడినది. ప్రతి పార్లమెంట్ సభ్యుడు సంవత్సరానికి ఒక గ్రామం చొప్పున దత్తత తీసుకుని అభివృద్ధి పరచడం ఈ పథకం యొక్క ఉద్దేశ్యం. ప్రతీ పార్లమెంట్ సభ్యుడు 2024 నాటికి ఎనిమిది గ్రామాలను దత్తత తీసుకోవాలి.

**14. వనబంధు కళ్యాణ్ యోజన :** మానవ అభివృద్ధి సూచికలో గిరిజనులకు ఇతర వర్గాల మధ్య అంతరాన్ని తొలగించే లక్ష్యంతో ఈ పథకాన్ని 2014లో ప్రారంభించారు.

**15. స్కిల్ ఇండియా మిషన్ :** భారతీయ కార్మికుల నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ప్రారంభించిన పథకం. మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా ప్రచారంలో భాగంగా జులై 2015లో ప్రారంభించబడినది.

**16. స్టార్టప్ ఇండియా :** యువ పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక వ్యాపార ఆలోచనలను వృద్ధి చేయడంలో ఆర్థిక సహాయం అందించడం కోసం జనవరి 16, 2016లో ఈ పథకాన్ని ఏర్పాటు చేసారు. స్టార్టప్ పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించడానికి పన్ను రాయితీలను, మూడు సంవత్సరాల పాటు ఆదాయపన్ను మినహాయింపులను ప్రభుత్వం ప్రకటించింది.

**17. స్టాండ్-అప్-ఇండియా పథకం :** ఉత్సాహవంతులైన, ఔత్సాహిక యస్.సి., యస్.టి. మరియు మహిళలలో వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి 5 ఏప్రిల్ 2016లో ఏర్పాటు చేసారు. ఎలాంటి షూరిటీ లేకుండా 10 లక్షల నుండి 2 కోట్ల రూపాయల వరకు రుణ సహాయం అందించబడుతుంది.

**18. ప్రధానమంత్రి మాతృవందన యోజన :** ఈ పథకం 1 జనవరి 2017 నుండి అమల్లోకి వచ్చింది. గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు శిశువుల పోషకాహార మరియు ఆరోగ్య స్థితిని పెంపొందించడం ఈ పథకం ముఖ్యోద్దేశ్యం. మెరుగైన పోషకాహార అవసరాలను తీర్చడానికి మరియు వేతన నష్టాన్ని పాక్షికంగా భర్తీ చేయడానికి నేరుగా రూ.5,000/-లను మూడు వాయిదాలలో గర్భిణీ స్త్రీలకు వారి బ్యాంకు ఖాతాకు జమ చేయబడుతుంది.

**19. రాష్ట్రీయ వయోశ్రీ యోజన :** దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న సీనియర్ సిటిజన్‌ల కోసం భౌతిక సహాయాన్ని మరియు సహాయక జీవన పరికరాలను అందించడానికి ఈ పథకాన్ని ఏప్రిల్ 1, 2017లో ప్రారంభించారు. పూర్తిగా కేంద్రప్రభుత్వంచే నిధులు సమకూర్చబడతాయి. ఈ పథకం అమలుకు అయ్యే ఖర్చు 'వయోవృద్ధుల సంక్షేమ నిధి' నుండి చెల్లించబడుతుంది. ఈ పథకం కింద సీనియర్ సిటిజన్‌లకు వారి శారీరక వైకల్యాన్ని బట్టి కింది సహాయాలు మరియు సహాయక జీవన పరికరాలు అందించబడతాయి.

1. వాకింగ్ కర్రలు (2) ఎల్బో క్రచెస్ (3) త్రిపాదలు / క్వాడ్ పాడ్‌లు (4) వినికిడి పరికరాలు (5) చక్రాల కుర్చీ (6) కృత్రిమ దంతాలు (7) కళ్ళద్దాలు.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# రాష్ట్రాన్ని కూల్చేసిన జగన్‌రెడ్డి:యరపతినేని



**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని కూల్చేశారని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు సోమ వారం ఆయన ప్రకట సోమవారం ప్రకటనలో ప్రభు త్వంపై విరుచుపడ్డారు.ఒకరి వల్ల ఒక రాష్ట్రం, ఒక తరం, కోట్లమంది ప్రజలు ఇంతగా నష్ట పోయిన సందర్భంగా దేశంలో మరెక్కడా లేదన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో పాలన మొదలు పెట్టి, రాష్ట్రాన్ని కూల్చే శాడన్నారు.వ్యవసాయ శాఖను మూసేశారు. హార్టికల్చర్ రైతు రోడ్డున పడ్డాడు. ధాన్యం రైతు దగా పడ్డాడు. పచ్చని రాష్ట్రంలో నేడు రోజుకు ముగ్గురు రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నారు. జగన్‌రికార్డులు ఏంటో తెలుసా? రాష్ట్రాన్ని కౌలు రైతు ఆత్మహత్మల్లో రెండో స్థానంలో,రైతు ఆత్మహత్యల్లో మూడో స్థానంలో, రైతు అప్పుల్లో దేశంలో మొదటి స్థానంలోకి తెచ్చాడ న్నారు. ధాన్యం కొనేవారు లేరు. డ్రిప్ సబ్సిడీలు రావు. మద్దతు ధరకు మాటే లేదు. అన్నదాతకు బతుకే లేకుండా చేశాడు. ఈ రైతు ద్రోహి జగన్‌ను రైతు లోకం క్షమించాలా? తిక్కలోడు తిరునాళ్లకు వెళితే ఎక్కా దిగా సరిపోయింది అన్నట్లు జగన్ రివర్స్ టెండర్ల పేరుతో ఇరిగేషన్ ను నాశనం చేశాడు. ఈ ముఖ్యమంత్రికి సాగు కష్టం, నీటి విలువ తెలుసా? మనం పట్టిసీమ కడితే బాబు గారి మీద కోపంతో దాన్ని పాడు పెట్టాడు. బుద్ధున్నోడు ఇలా చేస్తాడా?రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరాన్ని గోదాట్లో కలిపేశాడు. ఎంత నష్టమో ఆలో చించండి. ప్రాజెక్టులు కాదు కదా... కనీసం కాలువల్లో పూడిక తీయని ప్రభుత్వం ఇది. కాంట్రాక్టర్లే ప్రభుత్వాన్ని బ్లాక్ లిస్టులో పెట్టారన్నారు.జగన్ పాలనలో ప్రధాన బాధితులు యువత. మన బిడ్డల జీవితాల్లో చీకట్లు. ఒక్క డిఎస్సీకి దిక్కు లేదు. పోలీసుల ఉద్యోగాలు భర్తీ కాలేదు. పెట్టుబడులు లేవు. తెదేపా ప్రభుత్వంలో రాష్ట్రానికి పరిశ్రమలు తెచ్చాం.జగన్ మాఫియా తెచ్చాడు. మనం పెట్టుబడులు తెచ్చాం. జగన్ ప్రభుత్వ టెర్రరిజం తెచ్చి కంపెనీలను తరిమేశాడు. మనం ఉద్యోగాలు తెచ్చాం. జగన్ గంజాయి తెచ్చాడు. మనం ఇచ్చినవి టీచర్ ఉద్యోగాలు. జగన్ వి వాలంటీర్ ఉద్యోగాలు, మటన్ మార్ట్ ఉద్యోగాలన్నారు.

పన్నులు బాదుడుతో రాష్ట్ర ప్రజల రక్తం పీల్చుతూ కూడా మిమ్మల్ని ఉద్ధరిస్తున్నా అనే మాయగాడు జగన్. అన్న క్యాంటిన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబరెంట్ ఫీజు కట్, రైతు సబ్సిడీలు కట్, దళిత, బిసిల పథకాలు కట్. ఇలా ఒకటి కాదు రెండు కాదు, ఏకంగా 100 కు పైగా సంక్షేమ కార్యక్రమాలు రద్దు. అందుకే ప్రజలు మూడు నెలల్లో ఈ జగన్ ప్రభుత్వాన్ని రద్దు చేయబోతున్నారు. రూ. 10 ఇచ్చి,100 కొట్టేయడం తెలుసా. అదే జలగన్న పాలసీ, స్పెషాలిటీ. ఈ జలగ ప్రభుత్వం వేసిన విద్యుత్ చార్జీలు, మద్యం ధరలు, పన్నులు, పెట్రో ధరలు, బాదుడు, అప్పుల వల్ల ఒక్కో కుటుంబంపై ఈ 5 ఏళ్లలో 5 నుంచి రూ. 6 లక్షల భారం మోపాడు. అప్పులు, వడ్డీలు జగన్ తాత వచ్చి కడతాడా? కాదు మీరే కట్టాలి.

జగన్ తీరు ఏంటంటే ఎవరికో పుట్టిన బిడ్డకు తాను తండ్రి అంటాడు. మనం టిడ్కొ ఇళ్లు కడితే అతను రంగులు వేసుకుంటాడు. మన ప్రాజెక్టులు కడితే అతని పేరు రాసుకుంటాడు. మీ పొలం సర్వే రాళ్ల మీద జగన్ బొమ్మేంది? అదేమన్నా ఆయన తాత సొమ్మా? మీ పట్టా పాసు పుస్తకాలపై జగన్ బొమ్మ ఎందుకు? అమ్మ తరపు చుట్టమా? నాన్న తరపు చుట్టమా? మరుగుదొడ్లపైనా జగన్ బొమ్మలే. ఒక పని చెయ్యి,లోపల కూడా నీ బొమ్మ వేసేయ్! ఛి ఛి..అసలు వీళ్లను ఏమనాలో కూడా అర్థం కావడం లేదన్నారు.. ఒక్క చాన్స్ అని ముద్దులు పెట్టి అధికారంలోకి వచ్చాడు. అసలు విశ్వసనీయత నాతో పుట్టింది అని చెప్పుకొచ్చాడు. మడమ తిప్పడం తెలీదు అన్నాడు. ఆ విశ్వసనీయత ఏ పాటిదో ఒక సారి చూద్దాం. మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తాను అన్నాడు. కేసుల కోసం రాజీపడి మొదటి డిల్లీ మీటింగ్ లోనే మెడలు టపీమని దించాడు. ఇదీ జగన్ విశ్వసనీయత. మద్యపాన నిషేధం అని మహిళలను నమ్మించి,ఏకంగా సొంత బ్రాండ్స్ పెట్టి బూమ్ బూమ్ అమ్మాడు. నిషేధం చెయ్యకపోతే ఓట్లు అడగను అన్నాడా లేదా! అదీ విశ్వసనీయత. సిపిఎస్ రద్దు అని ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వడక పోవడం జగన్ మార్క్ విశ్వసనీయత. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అని నిరుద్యోగంలో రాష్ట్రాన్ని టాప్ లో నిలపడం విశ్వసనీయత. కరెంట్ చార్జీలు పూర్తిగా తగ్గిస్తాను అని, రూ.200 వచ్చే బిల్లును రూ.2000 చెయ్యడమే జగన్ తిరుగులేని విశ్వసనీయత. మనం నమ్మాలి. ఇక్కడే ఇల్లు కట్టుకున్నా... అమరావతే రాజధాని అన్నాడు. మూడు ముక్కలాటతో నవ్వుల పాలు చేశాడు...ఇదీ అసలు సిసలు జగన్ రెడ్డి మాట తప్పని విశ్వసనీయత. నారా సుర రక్త చరిత్ర అని రాజకీయ లబ్ధి పొంది... తండ్రి హత్యపై పోరాడుతున్న చెల్లిపైనే కేసు పెట్టాడు. సొంత చెల్లికి ఆస్థివాటా ఇవ్వకుండా తరిమేశాడు. ఇలా చెపుతూ పోతే ఈ రోజు చాలదు. మన రాష్ట్రానికి హైదరాబాద్ లాంటి ఒక నగరం ఉండాలి. అప్పుడే ఆదాయం, ఉద్యోగాలు, ఉపాధి. నేడు తెలంగాణ టాప్ స్టేట్ గా ఉంది. అంటే మనం చేసిన అభివృద్ధి. చంద్రబాబు గారు తరువాత వచ్చిన సిఎంలు అన్నీ కూల్చివేసి ఉంటే...ఈ సైకోలా ఆలోచించి ఉంటే హైదరాబాద్ ఉండేదా? మూడు నెలల తరువాత అమరావతే మళ్లీ క్యాపిటల్. రాసి పెట్టుకోండి. ప్రజా రాజాధాని పూర్తి చేస్తాం. జగన్ పని అయిపోయింది. వైసీపీ 95 శాతం ప్రజా మద్దతు కోల్పోయింది. ఇది సర్వేల మాట.ప్రజలు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రజలు ముక్త కంఠంతో ఎపి హేట్స్ జగన్ అన్నారు. తన ఇంటి ముందు చెత్తను అటు ఇటు వేస్తూ బదిలీల పేరుతో చెత్త పాలిటిక్స్ చేస్తున్నాడు. జగన్ 175 మందిని మార్చినా, వైసీపీ ఓటమి తలరాతను ఎవరూ మార్చలేరు. ఇది సత్యం.

## 24 గంటలు దీక్షలు చేపట్టిన అంగన్వాడీలు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కారానికై చేపట్టిన సమ్మె సోమవారానికి 28వ రోజుకు చేరుకుంది. అంగన్వాడీ లపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తానని చెప్పడంతో అంగ న్వాడీలంతా ఒకసారిగా భగ్గుమన్నారు. ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదని ప్రభుత్వం దిగి వచ్చి తమ న్యాయమైన సమస్య లు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మెడికల్ లీవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే సమస్యలు పరిష్కారం చేసే వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. అందులో భాగంగానే 24గంటల నిరాహార దీక్షలు చేపట్టారు. ఈసందర్భంగా అంగ న్వాడీలు డప్పు కొట్టి వినూత్న రీతిలో నిరసన తెలిపారు.ఈ కార్య క్రమాన్ని ప్రజానాట్యమండలి జిల్లాఅధ్యక్షులు దుగ్గి నాగేశ్వరరావు డప్పు కొట్టి ప్రారంభించారు.ఈ దీక్షకు సిఐటియు మండల కార్య దర్శి పెండ్యాల మహేష్ మద్దతు తెలిపారు. ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు గుజ్జర్లపూడి సుజాత,ఎంఅహల్య, సెక్టార్ లీడర్లు ధనలక్ష్మి, చాముండేశ్వరి, అంజలి, జ్యోతి, ముప్పాళ్ళ, సత్తెన పల్లి, రాజుపాలెం, మండలాల అంగన్వాడి టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

## మృతిచెందిన వాలంటీర్ కుటుంబానికి అండగా మల్లెల రాజేష్‌నాయుడు



చిలకలూరిపేట మేజర్ న్యూస్

యడ్లపాడు గ్రామంలోని కంసాలి వీధికి చెందిన వాలంటీర్ శరత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. గతనెల 23వ తేదీన గ్రామానికి వెళ్లి శరత్ భౌతికకాయం వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు నివాళి అర్పించారు. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం రాజేష్‌నాయుడు శరత్ కుటుంబ సభ్యులకు రూ.50వేల తన సొంత నగదు అందజేసి మాన వత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా శరత్ కుటుంబం రాజేష్‌నాయుడుకి కృతజ్ఞతలు తెలియ జేసింది. కార్యక్రమంలో ఎంపీపీ పిడతల ఝాన్సీ సాగర్, జడ్పీటీసీ ముక్తా వాసు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు ఘంటా శంకర్, యడ్లపాడు సొసైటీ ఛైర్మన్ బశల శివరామకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు చల్లా విఘ్నేశ్వరరెడ్డి, మానుకొండ విజయభాస్కరరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రాచ మంటి చింతారావు, మండల సేవాదళ్ అధ్యక్షులు కల్లూరి విజయకుమార్, మానుకొండ వీరారెడ్డి, పందుల బుల్లబ్బాయి, యడ్లపాడు సర్పంచ్ కారుచోల హేమ, ఎంపీటీసీ సభ్యులులు కీర్తి అరుణ్, సయ్యద్ సుభాని, మద్దూరి బాలచంద్రారెడ్డి, మొలమంటి సుబ్బారావు, రావూరి వేణు, కొప్పుల శ్యామ్‌పాల్, జాకీర్‌హుస్సేన్, పావులూరి వాసు, ఆలోకం వెంకట లక్ష్మీనారాయణ, మాదం శ్రీనివాసరావు, కర్నాటి సుబ్బారావు, వైఎస్ కరిముల్లా, ముజాఫా, గౌరు రాజేష్, మాబుసుభాని, పాలూరి శ్రీనివాసరెడ్డి, షేక్ సంధాని, చిలకలూరిపేట నియోజకవర్గ సచివాల యాల ఇన్‌ఛార్జి విడదల రవిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

మాచర్ల, మేజర్‌న్యూస్

మాచర్ల పట్టణంలో సెంటర్ ట్రేడ్ యూనియన్ ఆధ్వ ర్యంలో మున్సిపల్ కార్మికులు ఆరవ రోజు సమ్మెను కొనసాగించటం జరిగింది. సోమవారం మున్సిపల్ కార్మికులను ఎస్టియు ఉపాధ్యాయ సంఘం కలసి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సంద ర్భంగా ఎస్టియు నాయకులు కొమ్ము కిషోర్, గంగాధర్, జాన్ మాట్లాడుతూ ఈసమాజంలో నిజమైన సేవ చేసేవారు పారిశుధ్య కార్మికులు వారి యొక్క శ్రమను వెలకట్టలేనిదని, ప్రభుత్వం వెంటనే స్పందించి వారి న్యాయమైన డిమాండ్ను పరిష్కరించా లని కోరారు. శిబిరానికి జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ పోలేపల్లి అబ్రహం లింకన్ అధ్యక్షత వహించారు. కార్మికులు ఆలేటి జ్ఞానమ్మ, ఆలేటి అన్నమ్మ, పేరుపోగు ప్రకాష్, ఆరుమళ్ళ లక్ష్మయ్య, మాచర్ల కన్నయ్య, సంతోషమ్మ తదితర మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు

## రూ.10లక్షలు మంజూరు చేసిన దేవసేక



గురజాల, మేజర్‌న్యూస్

తిరుపతి దేవస్థానం నుండి చెన్నాయపాలెం సుగాలి దేవాలయం సేవాలాల్ గుడి కట్టించుకోవటానికి లంబాడిలు అడిగారు గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి రూ.10లక్షలు ఇప్పించడం జరిగింది ఎమ్మెల్యేకి సుగాలిలు, గ్రామ ప్రజలు హృదయ పూర్వక అభినందనలు తెలిపిన చెన్నాయ పాలెం ప్రెసిడెంట్‌లు ఎ.మంగమ్మ రామకోటయ్య, వట్టె రామిరెడ్డి పిడుగురాళ్ల యార్డ్ డైరెక్టర్ వీర్ల సుబ్బారావు, సుగాలి మాజీ ప్రెసిడెంట్ హనుమాన్ నాయక్, బాలునాయక్ స్కూల్ చైర్మన్ వీరాంజనే యులు, నాయక్ మాజీ స్కూల్ చైర్మన్ వెంకటేష్ నాయక్, రంగా నాయక్ వైయస్సార్‌పార్టీ నాయకులు గ్రామ పెద్దలు అందరూడైనమిక్ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహం కనిపించకుండా కుట్ర



నరసరావుపేట మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని గడియార స్థంభం వద్ద గల ప్రపంచ మేధావి,నవ భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రజలకు కనిపించకుండా వాణిజ్య,వ్యాపార సంస్థల ప్రకటనల కొరకు యాడ్ ఏజెన్సీ వారు పెద్ద హోర్డింగ్ ఏర్పాటుచేయడం అందుకు మున్సిపల్ అధికారులు అనుమతి నివ్వడం మున్సిపాలిటీ అధికారులు కుట్రపన్న డమేనని తక్షణమే యాడ్ ఏజెన్సీ వారిచేత హోరింగ్‌ను తొలగించకపోతే ఈనెల 14వ తేదీన నరసరావుపేటలోని గడియార స్థంభం వద్ద రోడ్డుపై ఆందోళన కార్యక్రమం చేపడతామని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రమేష్ కుమార్ హెచ్చరించారు. నరసరావుపేట మున్సిపల్ కమీషనర్ యం.రామ్మోహన్ ను కలసి అంబేద్కర్ విగ్రహం వెనుక హోర్డింగ్ వేయడమంటే ప్రజలకు అంబేద్కర్ విగ్రహం కనిపించకుండా చేసి అవ మాన పరచడమేనని తెలిపి వినతి పత్రాన్ని అందజేశారు. తక్షణమే హోర్డింగ్ తొలగించకపోతే ఈ నెల 14వ తేదీన నరసరావుపేటలోని గడియార స్థంభం వద్దనున్న అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంఘాలతో కలసి ఆందోళన చేపడతామని తెలిపారు.అనంతరం మున్సిపల్ కమీషనర్ మూడ్రోజులలో హోర్డింగ్ తీయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రమేష్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోనున్న యాడ్ ఏజెన్సీలలో ప్రభుత్వ అనుమతులు ఉన్న యాడ్ ఏజెన్సీలు ఎన్ని ఉన్నాయో అనుమతులు పొందకుండా ఉండి హోర్డింగులు ఏర్పాటు చేస్తున్న యాడ్ ఏజెన్సీలు ఎన్ని ఉన్నాయో తెలియజేయాలని అన్నారు.

నరసరావుపేట మున్సిపాలిటీకి పన్నులు కట్టకుండా హోర్డింగులు ఏర్పాటు చేస్తూ మున్సిపాలిటీ ఆదాయానికి గండికొడుతున్న యాడ్ ఏజెన్సీలపై తక్షణమే చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్‌ను రమేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.చిన్న,కొణతం బాబూరావు, గుమ్మడి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.